# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 4, ఏప్రిల్, 2023 16 పేజీలు


## మల్లంపల్లికి అవార్డుతో ములుగు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు



16లో.. ములుగు జిల్లా కలెక్టర్ ఎస్, క్రిష్ణ ఆదిత్య

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 43





2 లో..

## కేటిఆర్ వద్దకు పాడిగేదెల పంచాయితీ

నర్సంపేట, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్‌లో క్షీర విప్లవాన్ని తీసుకురావడం కోసం స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దళిత రైతుల కోసం ప్రవేశపెట్టిన పాడిగేదెల పథకం అబాసు పాలై చివరికి ఇట్టి పంచాయతీ రాష్ట్రష ఐటి శృాఖ మంత్రి కేటీఆర్ వద్దకు చేరుకుంది. వివరాల్లోకి వెళితే నర్సంపేట డివిజన్‌లో సుమారు ఆరువేల మంది దళిత రైతులకు బ్యాంకు సబ్సిడీతో దళితులకు నాలుగు పాడిగేదెలు ఇచ్చే పథకాన్ని రూపొందించి ఎస్సీ కార్పొరేషన్, పైలెట్ ప్రాజెక్టు స్కీమ్(మినీడైరి ద్వారా దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఎంతో ప్రయాస పడి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పథకాన్ని రూపొందిస్తే ఎస్సీ కార్పొరేషన్ అధికారులు కాసులకు కక్కృత్తి పడి ఈ పథకాన్ని అబాసు పాలు చేస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.



## పది ప్రశాంతం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పటిష్ట బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదు నిమిషాల నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకుల పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షను పర్యవేక్షించారు. జనగామ పట్టణంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సందర్శించి పరిశీలించారు.



వివరాలు లోపలి పేజీల్లో

## ఏజెన్సీలో మావోయిస్టు కరపత్రాల కలకలం



2 లో..

తాడ్వాయి, ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :

ప్రజలకు హానీ చేస్తున్న మాఫియా నాయకులకు శిక్ష తప్పదు..

ప్రస్తుత ప్రజాప్రతినిదులు, మాజీ నాయకులు పద్ధతులు మార్చుకోవాలి

మావోయిస్టు యాక్షన్‌టీం కమాండర్ భద్రు పేరున లేఖ విడుదల

ఏజెన్సీ ప్రాంతంలోని ములుగు జిల్లాలో పలు గ్రామాలలో మావోయిస్టులు రెండు రోజులుగా హల్‌చల్ చేస్తున్నారు. ఏజెన్సీ అడవుల్లో మకాం వేసినట్లు పక్కా సమాచారం పంపించి పలు గ్రామాల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు పోలీసులకు చెమటలు పట్టిస్తున్న వైనం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయ్యింది. ఆదివారం రాత్రి ఏజెన్సీ ప్రాంతమైన ఏటూరునాగారం చిన్నబోయిన పల్లిలో నాలుగు పేజీలతో కూడిన కరపత్రాలను బస్టాండ్, ఐటిడిఏ ఆవరణలో వదిలివెళ్ళారు.

## వన్యప్రాణులకు సంరక్షణ ఏది?



2 లో..

యథేచ్ఛగా సాగుతున్న జంతువుల వేట

వేటగాళ్ళ బాణాలకు బలవుతున్న వణ్యప్రాణులు

మూడు నెలల క్రితం దామెరవాయి అడవుల్లో కరెంటు ఉచ్చుల పట్టివేత

రోజుకు రెండు మూడు గ్రామాలలో బలవుతున్న అడవి జంతువులు

## జనం ఉన్నారు.. నాయకులే వేరుపడ్డారు

మానుకోటలో బలరాం, బెల్లయ్య, మురళీ

డోర్నకల్‌లో రామచంద్రునాయక్ నెహ్రూనాయక్

రెండుచోట్ల నాయక్ లే



2 లో..

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్

మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలలో కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్‌తో పాటు జనం ఉన్నారు. కాని ఈ రెండు నియోజకవర్గాలలో ఉన్న అసమ్మతి నేతలను ఐక్యం చేసే నాయకత్వం కరువు కావడంతో ఇతర పార్టీలకు మేలు జరుగుతుంది. ఈ విషయంలో అధిష్టానం కూడా పోటి చేసేవారిపైనే పూర్తి బాధ్యతలు వదిలి వెయ్యడంతో అసమ్మతి నేతల సహకారం లేక చతికల పడుతున్నారు.

# మంత్రి కేటీఆర్ వద్దకు పాడిగేదెల పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి..)

2018-19వ సంవత్సరంలో ఈ పథకం అమలు కాగా కొంత మందికి మొదటి విడుతలో హర్యాన రాష్ట్రం నుంచి కొనుగోలు చేయించి ఇచ్చారు. రాను రాను ఈ పథకం నుంచి ఆర్థిక లబ్ధి పొందాలనే అధికారుల దుర్బుద్ధి, మధ్య దళారుల పెత్తనంతో దళిత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబందిత అధికారులు ఎంపిక కాబడిన రైతులను హర్యాన రాష్ట్రంలోకి తీసుకుపోయి వారికి నచ్చిన గేదెలను కొనివ్వాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇలా కొన్ని యూనిట్ల పంపిణీ సవ్యంగానే సాగినప్పటికి ఈటీవల వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్‌లోని నెక్కొండ, నల్లబెల్లి అదేవిధంగా వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన కొంత మంది రైతులు పాడిగేదెలు ఇప్పించాలంటూ అధికారులను కోరగా అందరం కలిసి హర్యాన రాష్ట్రానికి పోవాల్సి ఉండగా అధికారులు ఓ ప్రాంతానికి లబ్ధిదారులు ఓ ప్రాంతానికి వెళ్లగా ఇరువురి మధ్య అభిప్రాయ బేదాలు ఏర్పడ్డాయి. హర్యాన రాష్ట్రంలోని లోతట్టు జిల్లాల్లో ప్రముఖ పురాన డైరి నుంచి గేదెలను ఇప్పించే వారు. కాగా ఈ ప్రాంతానికి చెందిన 52మంది రైతులు గత పది రోజుల క్రితం పురాన ఏజెన్సీ వద్దకు పెగా అధికారులు వేరే ప్రాంతానికి పోయారు. లబ్ధిదారులు తమకు నచ్చిన గేదెలనే కొనివ్వాలని తెలుపగా అధికారులు మాత్రం పురాన ఏజెన్సీ వారు మోసం చేశారని ఆ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టామని తాము చెప్పిన ఏజెన్సీ వద్దనే గేదెలను కొనుక్కోవాలని చెప్పారు. దీంతో లబ్ధిదారులు మాత్రం తమకు పురాన ఏజెన్సీ వద్దనే మేలైన గేదెలు ఉన్నాయని ఇక్కడే కొనివ్వాలని వారం రోజుల నుండి తిష్ట వేశారు. అధికారులు మాత్రం వేరే ప్రాంతంలో ఉండి లబ్ధిదారుల ఫోన్లు ఎత్తకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాట్సాప్ ద్వారా వారి బాదలను ఈ ప్రాంతానికి చేరవేశారు. లబ్ధిదారులు తెలిపిన వివరాల ప్రకారం హర్యాన ప్రాంతంలో ఒక్కో గేదె రూపాయలు 30వేల నుంచి 40వేలకు వస్తుందని అధికారులు మాత్రం ఒక్కో గేదె ధర రూ. 75వేల నుంచి 80వేలకు ధర నిర్ణయించి ఏజెన్సీ వారితో కుమ్మక్కై కమీషన్లకు కక్కుర్తి పడి తమకు నచ్చిన గేదెను కొనివ్వడం లేదని మొత్తుకున్నారు. పది రోజుల నుండి హర్యానాలో తినడానికి తిండి ఉండటానికి నివాసం లేక ఎన్నో ఇబ్బందులు పడ్డ 50మంది రైతులు అధికారుల తీరు పట్ల విసుగు చెందిన ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలుపాలనే పట్టుదలతో సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లోకి పోగా అక్కడ మంత్రి కేటీఆర్‌ను కలువడంతో ఇట్టి విషయంపై మట్టి కేటీఆర్‌ఎస్‌కు చెప్పుకునే ప్రయత్నం చేయగా వేరే పని గురించి స్థానిక ఎమ్మెల్యే పెద్ది, ఎమ్మెల్యే నన్నపునేని రైతులను తీసుకొని ఎమ్మెల్యే కేటిఆర్‌కు ఇట్టి విషయాన్ని చెబుతామని ప్రయత్నం చేసే క్రమంలో మంత్రి కేటీఆర్ మీ ఎమ్మెల్యే ఉన్నాడు కదా చూసుకుంటాడని కేటీఆర్ తెలుపడంతో రైతులు నిరాశ చెందారు. ఇలా ఎమ్మెల్యే పెద్ది శ్రీకారం చుట్టిన పథకం అధికారుల అవినీతి, దుర్బుద్ధితో పథకం అబాసు పాలు అవుతుందనే చర్చ నర్సంపేట డివిజన్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుంది.

# వన్యప్రాణులకు సంరక్షణ ఏది ?

తాడ్వాయి, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ కరువైందని అడవి జంతువులను పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. యథేశ్చగా వేటగాళ్ళు అడవుల్లో కరెంటు వాగుల వెంబడి ఉచ్చులు పెట్టి వేటాడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా తాడ్వాయి మండలం ఎలుబాక ఏరియాలో దుప్పిని బాణాలతో కొట్టగా కడుపులో దిగిన బాణంతో పరుగులు తీస్తూ మేడారం తాడ్వాయి సమీప అడవిలోకి పరిగెత్తింది. విధులు నిర్వహిస్తున్న ఫారెస్టు సెక్షన్ అధికారి లింగయ్య, బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బంది దాన్ని చూసి కాపాడారు. దుప్పిని పట్టుకుని కడుపులో కుచ్చుకున్న బాణాన్ని తీసి తాడ్వాయి పశువైద్యశాలకు తీసుకువచ్చి డాక్టర్ రాజుచే చికిత్స చేయించారు. అనంతరం ఎఫ్ఆర్‌వో చౌకత్‌అలీ దృష్టికి తీసుకు వెళ్ళి విషయాన్ని వివరించారు. అనంతరం గాయపడిన దుప్పికి మెరుగైన వైద్యం కోసం వరంగల్ తీసుకువెళ్ళి జూ పార్క్‌లో వదిలేశారు. ఈ విషయం జిల్లాలోనే సంచలనం అయ్యింది. అటవీశాఖపై ఉన్నతాధికారులు పట్టించుకుని దుప్పిని కాపాడిన సెక్షన్ అధికారి బేస్ క్యాంపు సిబ్బందిని అభినందించాల్సి ఉంది. కానీ వారం రోజులు దాటినప్పటికి ఉన్నతాధికారులు పత్తా లేకుండా పోవడం సిగ్గుచేటుగా ఉందని ఆరోపణలు వస్తున్నాయి.

### గత వేసవిలో ఉచ్చులు పట్టుబడితే వదిలేశారు?

అడవి జంతువుల కోసం వేటగాళ్ళు అమర్చిన కరెంటు ఉచ్చులు పట్టుబడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఎఫ్ఆర్‌వో సత్తయ్య, ఎఫ్ఎస్‌వో హనుమాన్ వాళ్ళ సిబ్బందిని సంఘటన ఏరియాకు పంపించెను. అప్పటికి ఆ ఉచ్చులను గ్రామస్తుల సహాయంతో విద్యుత్ అధికారులు పట్టుకెళ్ళారు. మరుసటి రోజు సెక్షన్ అధికారితో పాటు సిబ్బంది, దామరవాయి సమీప అడవులను సందర్శించెను. ఈ సంఘటనపై ఆరా తీసి వెళ్ళెను. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎఫ్ఆర్‌వో సత్తయ్య ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శలు వచ్చాయి. ఇదే కాకుండా ఎలుబాక, మేడారం అడవుల్లో సైతం యద్దేశ్చగా జంతువుల వేట సాగుతుందని ఆ ఏరియా వైపు అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు. మండల కేంద్రానికి కార్యాలయాలకు ఇలా వచ్చి అలా వెళ్తూ వన్యప్రాణుల సంరక్షణకు తూట్లు పొడుస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.


### అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టి వేటను నియంత్రించాలి

అడవి జంతువులను కాపాడని అధికారులపై చర్యలు తీసుకోవాలని, వేటగాళ్లను పట్టుకుని శిక్షించాలని అంటున్నారు. వైఎస్సార్‌టీపీ మండల పార్టీ అధ్యక్షుడు బాయ నర్సింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ .. గత వేసవికాలం నుండి ఈ వేసవికాలం వరకు జంతువుల వేట యద్దేశ్చగా సాగుతున్నా మండల కేంద్రంలో ఇద్దరు రేంజ్ అధికారులు ఉన్నప్పటికి ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తమ దృష్టికి వచ్చినట్లు అయితే చేతివాటాన్ని ప్రదర్శించి వెలుగులోకి రాకుండా చూస్తున్నారని అన్నారు. ఇలా చేస్తే కంచె చేను మేసిన చందంగా చేస్తున్నారంటున్నారు. అడవి శాఖ ఉన్నతాధికారులు దృష్టి పెట్టి అడవి జంతువుల సంరక్షణపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఏజెన్సీలో మావోయిస్టు కరపత్రాల కలకలం!

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కరపత్రాలు పలువురి కంట పడడంతో వాటిని పరిశీలించిన వాళ్లు అవాక్కయ్యారు. అంతేకాకుండా ప్రస్తుత ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధుల పేర్లను ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రాంమూర్తితో పాటు వలిబాబా మరికొందరి ఆడవాళ్ళ పేర్లు, మాజీ ఎంపీటీసీల పేర్లు అందులో ఉండడం హెచ్చరికలు చేస్తూ పద్దతులు మార్చుకోవాలని అనడం కలకలం రేపింది. ప్రజలకు హానీ చేస్తున్నారని, మాఫియా మెదులుతూ వబ్బం గడుపుకుంటున్నారని పలు దఫాలుగా హెచ్చరించినప్పటికి పద్దతులు మార్చుకోలేదని, ప్రజాకోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా గ్రామ కమిటీ నుండి జిల్లా నాయకుల దాక వదిలిపెట్టేది లేదన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన చాలా మందినాయకులు బీఆర్ఎస్ పార్టీకి చెందినవారే పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా పనిచేస్తున్నారని, వీరు పద్దతులు మార్చుకోవడం లేదన్నారు. ఇదిలా ఉండగా పోడు భూములు చేసుకున్న రైతులపై ఫారెస్టు అధికారులు దౌర్జన్యాలకు పాల్పడుతూ, ప్రజలపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇన్‌ఫార్మర్‌లుగా వ్యవహరి స్తున్న వ్యక్తులు పద్దతులు మార్చుకోవాలని అన్నారు. అడవుల్లో పోలీసు కూంబింగ్ ను నిలిపివేయాలని, అందుకు టీఆర్ఎస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని గ్రామకమిటీ నుండి జిల్లా నాయకుల వరకు వదలిపెట్టకుండా శిక్షిస్తామన్నారు. ఈ కరపత్రాల్లో ఏటూరునాగారానికి చెందిన 14 మంది పేర్లు ఉండడం గమనార్హంగా ఉందంటున్నారు. ఎన్నడూ లేని విధంగా మావోయిస్టులు కరపత్రాలు వదిలివెళ్ళడం అందులో చాలా మంది పేర్లు ఉండడం ఏ సంఘటనకు దారి తీస్తుందో కూడా తెలియడం లేదంటున్నారు. నాలుగు పేజీలతో కూడిన కరపత్రం యాక్షన్ టీం కమాండర్ భద్రు పేరున విడుదల చేయడం ఆశ్చర్యం వేస్తుందని అంటున్నారు. ఈ కరపత్రాలు విషయం దావనలంలో వ్యాపించడంతో ములుగు జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సైతం ఆశ్చర్యకరం అయ్యింది. ఏది ఏమైనప్పటికి ఈ విషయం పోలీసులకు తెలియడంతో కరపత్రాలను తొలగించి తగలబెట్టినట్లు తెలిసింది.





## జనం ఉన్నారు..నాయకులే వేరుపడ్డారు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభంలో ప్రచారం బాగానే కన్పించినా చివరి వారంరోజుల్లోనే ఓటరు తారుమారు అవుతున్నాడు గతంలో అంటే 2018 డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో బలరాం గట్టిపోటీతో పాటు గెలుస్తడు అనే ప్రచారం ఊపు అందుకున్నా చివరి వారంలోనే తారుమారుఅయ్యింది అందుకుకారణం అసమ్మతిని మచ్చికచేసుకోలేకపోవడం ఈవిషయంలో పోటీచేసిన అభ్యర్థి అదిష్టానంతో చెప్పించి వారి మద్దతు కూడా సంపూర్ణంగా అందిఉంటే నాడు ఫలితం మరోలా ఉండేది. దానినుండి గుణపాఠం తీసుకున్నట్లుగా ఏమి కన్పించడంలేదు. యదారాజా తథాప్రజా అనే రీతిలోనే కన్పిస్తుంది. అందరు ఒక్కతాటిపై ఉన్నట్లుగా కనపడరు ఎవ్వరి కార్యక్రమాలు వారివే ఎవ్వరి మద్దతు దారులు వారివైపుగానే, మహబూబాబాద్‌లో బలరాం నాయక్ ,బెల్లయ్యనాయక్ ,డాక్టర్ మురళీనాయక్‌లు ఎమ్మెల్యేగా పోటీచెయ్యడం కోసం పోటీపడుతున్నారు. బలరాం నాయక్ 2018లో ఇక్కడి నుండే ఎమ్మెల్యేగా పోటీచేసి బీఆర్ఎస్ అభ్యర్ధిచేతిలో ఓటమిచెందాడు అ ఓటమికి కూడా అసమ్మతినేతలు సహకరించక పోవడంవల్లనే అనే ప్రచారం నాడు జరిగింది. ఈ సారి కూడా సీటు నాకే వస్తుందనే దీమాలో ఉండు. అందుకు కారణం అదిష్టానం వద్ద అరచేతి మందం పరపతి ఉండటమే కారణం, మరోనేత బెల్లయ్యనాయక్ ఏపిసిసి అనుబంద కాంగ్రెస్ జాతీయ అదివాసీ ఉపాధ్యక్షుడుగా ఉండటం నేరుగా కేంద్రరాష్ట్రనేతలతో సత్సంబంధాలు ఉండటం ఎల్‌హెచ్‌పి వ్యవస్థాపక అధ్యక్షుడుగా గిరిజనుల్లో మంచి పట్టుఉండటంతో తప్పనిసరిగా ఈ సారీ తనకే టికెట్ వస్తుందనే దీమాలో ఉన్నాడు మరొకరు పార్టీలో ఏలాంటి పదవులు లేకపోయినా జిల్లా అధ్యక్షుడి అశీస్సులు పుష్కలంగా ఉండటంతో డాక్టర్ మురళీనాయక్ కూడా ఈసీటుపై పూర్తినమ్మకంతో ఉన్నాడు. 2018లోనే సీటు చేతి దాక వచ్చి చేజారి పోయ్యింది. మురళీనాయక్ కోసం జిల్లాఅధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డి చేసిన ప్రయత్నం విజయవంతం అయినా చివరినిమిషంలో అదిష్టానం బలరాంవైపు మొగ్గుచూపడంతోదక్కలేదు. ఇదే సమయంలో బెల్లయ్యనాయక్ కూడా పోటీలో ఉండగా నాడు యంపిగా ఇస్తామని చెప్పడంతో వెనక్కితగ్గాడు కాని ఏమిజరిగిందో గాని బెల్లయ్యకు యంపి సీటు ఇవ్వలేదు. మానుకోట శాసనసభకు పోటీ చేసి ఓటమిచెందిన బలరాంనే తిరిగి అదిష్టానం యంపిగా పోటీలో నిలబెట్టింది అక్కడ కూడా ఓటమిచెందాడు. అయితే పోటీపడుతున్న ఈ ముగ్గరు నేతలు నియోజకవర్గంలోఉన్న అన్నిగ్రామపంచాయితీలలోని గ్రామాలకు ఎన్నిసార్లుపోయ్యారు.. వారి సమస్యలు ఏమైనా పరిష్కరించారా.. ఒక్కసారి ఆత్మపరిశీలనచేసుకోవడం మంచిది సీటుకోసం ఎంతగా పోటీపడుతుంట్రో అదేస్థాయిలో అన్నిగ్రామాలకు తండాలకు స్వయంగా పోవడం అక్కడే రాత్రి బసచేసి వారితో మమేకమై నేనున్నా అనే రీతిలో ఏమైనా క్యాడర్‌లో ఆత్మవిశ్వాసం కలిగించారా..అనేది ఒకసారి ఆలోచించుకోండి. పోటి పడుతున్న మీలో ఎవ్వరో ఒకరు అభ్యర్థిగా నిలబడం ఖాయం. కాని ఒకరి సీటువస్తే మరొకరు సహకరించరు ఇది సత్యం, ఇందులో ఒకరి సీటు రాకపోతే అవసరమైతే స్వతంత్రఅభ్యర్థిగా నైనా పోటీలో ఉంటా అనే అభిప్రాయంను వ్యక్తంచేస్తున్నాడనే ప్రచారం ఉంది అలాంటప్పుడు కాంగ్రెస్‌కు నష్టమేగదా, మరల పాత ఫలితాలే వచ్చేఅవకాశంను కొట్టిపారెయ్యలేము అదిష్టానంకు చొరవ తీసుకుని ఈ ముగ్గురు నేతలను సమన్వయంచేసి అసమ్మతిలేకుండా ముందుకు పోతే అనుకున్న ఫలితం సాధించే అవకాశం ఉంటుంది. ఇదే రీతిలోనే డోర్నకల్ పరిస్థితి అక్కడ రామచంద్రునాయక్ .నెహ్రూనాయక్‌లు పోటి పడుతున్నారు. మొదటి నుండి డోర్నకల్ కాంగ్రెస్‌కు కంచుకోట కాని ఈ గ్రూపులవల్ల నష్టం జరుగుతుంది, కాంగ్రెస్‌కు జనం ఉండ్రు కాని నాయకులే వేరుపడి ఉన్నారు. అందరిని ఐక్యం చేసి అసమ్మతిలేకుండా చేస్తే ఫలితాలు చూడవచ్చు కాని ఈఅసమ్మతిని కట్టడి చేసే నేతల కోసం కాంగ్రెస్ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## దిగ్విజయంగా పోషణ పక్వాడ

**- ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:



పోషణ లోప నివారణకు చేపట్టిన పోషణ్ పక్వాడ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించడం పట్ల కలెక్టర్ అనుదీప్ జిల్లా మాతా శిశు సంక్షేమశాఖ సిబ్బందిని అభినందించారు. సోమవారం పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడీవోసీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను కలెక్టర్ పరిశీలించారు. గత నెల 20వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జిల్లాలోని 2060 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. పోషణ్ పక్వాడ కార్యక్రమాల్లో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న చిన్నారులు, కిషోర బాలికలకు చిరుధాన్యాలు ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పోషణ పక్వాడ కార్యక్రమాలను ప్రతీ రోజు ఆన్‌లైన్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణలత లేనీనా, సీడీపీవోలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో వంటల పోటీలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పాలిచ్చే తల్లులకు వంటల పోటీలు నిర్వహించారు. మండల లెవల్ పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పలు రకాల కార్యక్ర ాలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు సైతం అందించారు. అలాగే వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలను గుర్తించి వారికి స్వస్థ బాలక్ స్పర్ష సర్టిఫికెట్లను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపిడివో భారతి ముఖ్య అతిథిగా పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడారు. చిరు ధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. తమవంతు బాధ్యతగా క్షేత్రస్థాయిలో వీటిపై



అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీబాయి, శౌరీ, అరుణకుమారి, కృష్ణవేణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



**నల్లబెల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

వేసవి కాలం ప్రారంభం కావడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మధ్యాహ్నం వేళ ఆయా గ్రామాల్లోని సమీప చెరువులకు ఈత కోసం వెళ్లి ప్రమాధాలకు గురవుతున్నారని అలాంటి ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో వేసవి కాలం ప్రారంభం కావడంతో ఒక్క పూట బల్లు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడంలో విద్యార్థులు మధ్యాహ్నం వేళ సమీప చెరువుల వద్దకు వెళుతున్నారని దీంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని అలాంటి ప్రమాదాలు నివారించేందుకు తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి ఇంట్లోనే ఉండేవిధంగా చూడాలన్నారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమై రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుందని దీంతో పిల్లల్ని వృద్దులను సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటికి వెళ్లకుండా చూడాలన్నారు. పిల్లలను ఇంట్లో ఉండేవిధంగా నీడ పట్టున ఉండేవిధంగా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## పదో తరగతి ప్రశ్నాపత్రం కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



పదో తరగతి ప్రశ్నా పత్రం కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్వయానా జిల్లా వికారాబాద్ జిల్లాలోని తాండూరులో పదవ తరగతి పరీక్ష జరుగుతున్న తరుణంలో క్వశ్చన్ పేపర్ ఇచ్చిన ఐదు నిమిషాలకే లీకేజీ చేసిన వ్యక్తులపై కఠినంగా శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.ఓ పక్క తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్ పేపర్ లీకేజ్ మరువక ముందే పదోతరగతి ప్రశ్న పేపర్ లీకేజ్ చేసిన అధికారులతో సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి వారిని సస్పెండ్ చేసి పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో సెల్ఫోన్ నిషేదించిన విద్యార్థులకు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, రమ్య, ప్రవళిక, రాజు, రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎప్పటికైనా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండు ఒకటే

**చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటిగానే ఉంటాయని బిజెపి జిల్లా నాయకుడు నూకల కృష్ణ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసినప్పటికి వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసే పని చేస్తాయన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి ఆరోపణలకు అడ్డగా నిలిచిందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేస్తుందన్నారు. అంతేగాక రోడ్ల స్థితి అద్వానంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ రోడ్ల స్థితి నాణ్యతగా లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే వారు కల్లెబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. వీరికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, రామకృష్ణ, రమేష్ తదతరులు పాల్గొన్నారు.

## కరెంట్‌షాక్‌తో వ్యక్తి మృతి

**రఘునాథపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**



మండలంలోని వెల్ది గ్రామంలో వీర రాజేశ్వర బ్రి కటింగ్ కంపెనీలో డీసీఎం డ్రైవర్ కరెంట్‌షాక్‌తో మృతి చెందాడు. వివరాల ఇలా ఉన్నాయి. రఘునాథపల్లి గ్రామానికిచెందిన మినుముల మాధవరెడ్డి అలియాస్ చందర్‌రెడ్డి (45) వీర రాజేశ్వర బ్రికటింగ్ కంపెనీలో డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తూ అక్కడే రేకుల షెడ్‌లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల ఎండలు బాగా కొడుతుండడంతో రేకుల వేడి తట్టుకోలేక రేకులపై గోనెసంచులు వేద్దామని ఇనుప నిచ్చన వేసుకుని ఎక్కుతుండగా విద్యుత్‌షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి భార్యకు సమాచారం అందించగా ఆమె వారి బంధువులతో చేరుకున్నారు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు. కాగా, వీరరాజేశ్వర బ్రి కటింగ్ కంపెనీకి గ్రామపంచాయతీ అనుమతులు లేవని, గతంలో వెల్ది గ్రామపంచాయతీ నోటీసులు సైతం జారీచేసినట్లు సమాచారం.

## నేరాలు-దారుణాలు

### ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుద పోరాట యోదుడైనా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు చెన్నారావుపేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుద రైతాంగ పోరాటం, తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ప్రాణాలకు తెగించి దొడ్డి కొమురయ్య సాయుద పోరాటాలు నిర్వహించి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, మరాటి నర్సయ్య, సిబ్బంది, మంగ సాంబయ్య, సాదు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### గీతా కార్మికుడికి గాయాలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

గీతా కార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో సోమవారం సాయంత్రం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఇలసరపు ఐలయ్య తన రోజు వారి కుల వృత్తిలో భాగంగా కల్లు గీసేందుకు తాటి వనం ఎక్కాడన్నారు. చెట్టు ఎక్కుతున్నత క్రమంలో ప్రమాధవశాత్తు క్రింద పడ్డాడన్నారు. తీవ్ర గాయాలైన గీతాకార్మికున్ని వెంటనే స్థానికులు వాహనంలో నర్సంపేటలోని ఆసుపత్రికి తరళించారన్నారు.

### రోడ్డు విస్తరణకు నోటీసులు జారీ

**చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ కోసం పలువురు వర్తక వ్యాపారులకు సోమవారం నోటీసులు జారీ చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి విస్తరణకు ఇటీవలే నిధులు మంజూరి చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ నిబంధనల మేరకు వంద ఫీట్ల రోడ్డు చేయాల్సి ఉండగా గ్రామస్తుల నుండి వచ్చిన విన్నపం మేరకు గ్రామపంచాయతీ ఇటీవలే 80 ఫీట్ల రోడ్డును తీర్మాణించారు. ఇందుకు త్వరలోనే రోడ్డు అభివృద్ధి పనులు అధికారులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి వర్త వ్యాపారస్తులతో పాటు నివాస దారులకు నోటీసులు అందించారు. వారం రోజుల్లో తమ యొక్క నిర్మాణాలను వెనక్కి జరుపుకోవాలని లేని పక్షంలో గ్రామ పంచాయతీ యంత్రాల సహాయంతో తొలగించడం జరుగుతుందని వారు నోటీసులో పేర్కొన్నారు. ఏదేమైనా రోడ్డు విస్తరణకు అడుగులు వేగవంతం అవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

# కురుమసంఘం ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య జయంతి

**జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**

రైతాంగ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డికొమురయ్య జయంతి సందర్భంగా జనగామ పట్టణ కురుమసంఘం ఆధ్వర్యంలో స్థానిక కురుమ సంఘం భవనంలో సోమవారం దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జనగామ బిడ్డగా, కురుమల ఖ్యాతిని పతాకస్థాయికి చేర్చిన దొడ్డికొమురయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీచేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా కురుమలుహర్షం వ్యక్తంచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు బాల్దె మల్లేశం, ప్రధాన కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడి ఉపేందర్, ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్, బాల్దె సత్తయ్య, మోటె మధు, సహాయ కార్యదర్శులు మంగ సిద్దులు, జూకంటి మదు, కడకంచి మల్లేశ్, గౌరవ అధ్యక్షులు దేవేందర్, కార్యవర్గ



సభ్యులు కర్రె సిద్దులు తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**-పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించిన తహశీల్దార్, ఎంఈఓ**

*గణపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని చెల్పూర్ పరీక్షా కేంద్రంలో 166విద్యార్థినీ విద్యార్థులు కేటాయించగా 166మంది విద్యార్థులు హాజరయ్యారు. మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 219మంది



విద్యార్థులకు గాను 219 మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండు పరీక్షా కేంద్రాలలో బాలురు 142, బాలికలు 263 మొత్తం 385మంది విద్యార్థిని విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు 100శాతం విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని మండల విద్యాధికారి చిలువేరు సురేందర్ తెలిపారు. పరీక్ష కేంద్రం నుండి 100మీటర్ల పరిధిలో పరీక్ష సమయం పూర్తి అయ్యే వరకు స్థానిక ఎస్ఐ మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది 144సెక్షన్ అమలు చేశారని, షాపులు మూసి వేశారని ఎంఈఓ సురేందర్ వివరించారు. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్ష సందర్భంగా పరీక్ష కేంద్రాలను తహశీల్దార్ సాయిని సతీష్ కుమార్, ఎస్ఐ అభినవ్ పర్యవేక్షించారని తెలిపారు.

## చిరు ధాన్యం..ఆరోగ్యం 'ధనం'

*మొగుళ్లపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



చిరు ధాన్యపు భోజనం చేయడం ద్వారా..ఆరోగ్యం, ధనాన్ని సొంతం చేసుకోవచ్చని మొగుళ్లపల్లి జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో సర్పంచ్ మోటె ధర్మరావు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి పోషణ పక్షం వారోత్సవాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆమహ భాగ్యాన్ని ప్రసాదించేది సిరి(చిరు) ధాన్యాలేనని అన్నారు. చిరు ధాన్యాలకు ఆహారంగా తీసుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనతకు లోనుకాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలింతలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసనలు చేశారు. అదేవిధంగా ప్రతి అంగన్వాడీ సెంటర్ నుంచి ఆరోగ్యవంతమైన శిశువును గుర్తించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి పోలినేని రాజేశ్వర్ రావు, సిడిపిఒ అవంతిక, వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి, ఏఓ సురేందర్ రెడ్డి, సూపర్వైజర్లు మాధవి, రజిత, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమ సారధి..

*మొగుళ్లపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

సబ్బండ వర్గాల సంక్షేమ సారధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత-సంజీవ



రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఇస్సిపేట, పిడిసిల్ల గ్రామాల్లో రెండవ విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను సర్పంచ్ కోడారి సునీత-రమేష్, నూనెకంటి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ఎంతో మందికి ఉపయోగపడుతుందని, ఎందరో చూపులేని వారికి చూపు వచ్చేలా ఆపరేషన్ చేపించి వారికి చూపు వచ్చేలా ఆపరేషన్ చేపించి వారికి చూపును ప్రసాదించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి నాగరాణి, ఇంచార్జ్ డాక్టర్ ప్రియాంక, అప్తాలమిక్ డాక్టర్ రాజబాబు, ఉపసర్పంచ్ వెంకటస్వామి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ పక్వాడపై అవగాహన....

*టేకుమట్ల, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్వాడ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతను గురించి అర్థమయ్యే విధంగా చిత్రపటాన్ని వేసి బాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ ఆహార పదార్థాలలో పోషక విలువలు సమృద్ధిగా ఉండే చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, కొర్రలు, మినుములు, పెసలు, సెనగలు, జొన్నలు, ఆకుకూరలు, పాలు, పండ్లు లాంటి పీచు పదార్థాలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకున్నట్లయితే బాలికలకు సక్రమమైన ఆరోగ్యం కలిగి ఉంటారని ఆమె అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న పాఠశాల ఉపాధ్యాయ బృందం టేకుమట్ల సెక్టార్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

**-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

*మహాముత్తారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్య వంతమైన శిశువులు జన్మిస్తారని తెలిపారు. సోమవారం మహాము త్తారం, కోనంపేట అంగన్వాడీ సెంటర్లో పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని తల్లులను, గర్భవతులను పిల్లలను పిలిచి చిరుధాన్యాలు, వంటకాలు రాగి జావా కొర్ర పాయసం పండ్లు, కూరగాయలు, కోడి గ్రుడ్ల గురించి అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన అక్షరభ్యాసం చేపించారు.ఇందులో భాగంగా పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు హాజరై మాట్లాడారు. గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లింగమల్ల శారధ, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు, తల్లులు,గ ర్భవతులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివి విద్యార్థులుకు ఏఎమ్మార్ ఉచిత బస్సు

*మల్హర్రావు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



మండలంలోని దుబ్బపేటలోని కేజీబివి(కస్తూరిబా) పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రానికి తరలించేందుకు గాను తాడిచర్ల బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ ప్రయివేటు కంపనీ ఆధ్వర్యంలో ఉచితంగా బస్సు ను ఏర్పాటు చేసినట్లుగా ఏఎమ్మార్ సిపిఆర్ఓ మల్లేష్ తెలిపారు. పరీక్ష కేంద్రము 10కిలోమీటర్ల దూరంలో ఉన్నందున విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేయడంతో బస్సు ను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఏఎమ్మార్ కంపనీ యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగును ప్రారంభించిన జడ్పీటీసీ

*చిట్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలకేంద్రంలో జడ్పీటీసీ గొర్రె సాగర్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి స్థితిగతులను బట్టి శస్త్ర చికిత్సలు, ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పీటీసీ వెంట యంపిడిఓ రామయ్య, సర్పంచ్ పూర్ణచందర్ రావు, మెడికల్ ఆఫీసర్ మహేశ్వరి, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మద్, వైద్య సిబ్బంది, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాండం తొలిచే పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

**-మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ**

**-కాటారం వరి పంట క్షేత్ర సందర్శన**

*కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలో సోమవారం వరి పంట క్షేత్ర సందర్శన చేసినట్లు కాటారం మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ తెలిపారు. సందర్శనలో భాగంగా వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడం జరిగిందని గమనించినట్లు తెలిపారు. చిరు పొట్ట దశలో ఆశించినట్లు అయితే తెల్ల కంకులు ఏర్పడతాయని, అంతేగాక గింజలు పాలు పోసుకోక తాలుగా మారుతాయని అన్నారు. చిరు పొట్ట దశలో ఉన్న పైరుకు కాండం తొలిచే పురుగు నివారణకు తప్పనిసరిగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పి, 400గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60యంఎల్ లేదా టెట్రానిలిప్రోల్ 80యంఎల్ ఒక ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు.

## ఆహారంలో ప్రతిరోజు చిరుధాన్యాలను తీసుకోవాలి

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ**

**-దేవరాంపల్లిలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం**

*కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దేవరాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై పోషణ మేళాను నిర్వహించారు. అన్నప్రాసన, వెల్ బేబీ షో ర్యాలీ, పోషణ ప్రతిజ్ఞను నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ హాజరై మాట్లాడారు. తల్లులకు చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలని



తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎల్.కమలాదేవి, కె.అన్నపూర్ణ, అంగన్వాడీ హెల్పర్ డి.రజిత, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధపోరాటానికి స్ఫూర్తి దొడ్డికొమురయ్య

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : తెలంగాణ సాయుధపోరాటానికి స్ఫూర్తి దొడ్డికొమురయ్య అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో బీసీసెల్ సంచాలకులు డాక్టర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన 96వ దొడ్డికొమురయ్య జయంతి సభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ ఉద్యమ చరిత్రలో తెలంగాణ ఉద్యమానికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. దోపిడీపై పెత్తందారి



వ్యవస్థపై విముక్తికోసం తిరగబడిన వ్యక్తి అని, నేటి విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దొడ్డికొమురయ్య చిన్నతనంలోనే తన ప్రాణాలను అర్పించారని, స్వేచ్ఛకోసం చేసిన ఉద్యమంలో అసువులు బాసారన్నారు. కార్యక్రమంలో అధికారులు, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకాగా, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల వందనసమర్పణ గావించారు.

## తెలంగాణ ప్యాకేజీ, లీకేజీ ప్రభుత్వం నడుస్తుంది

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణలో ప్యాకేజీ, లీకేజీ ప్రభుత్వం నడుస్తుందని కేటీఆర్ కమీషన్ పిఆర్వోనా లేక సీట్ దర్యాప్తు మెంబర్లా? దమ్ముంటే పాసైన అభ్యర్థుల వివరాలు, కటాప్ మార్కులు ప్రకటించాలని బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణలో ఒక పక్క పేపర్ లీకేజీలు మరో పక్క లిక్కర్ ప్యాకేజీల ప్రభుత్వం నడుస్తుందని డా, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. వికారాబాద్‌లో పదవ తరగతి పేపర్ కూడా లీకైందని ఆరోపించారు. కేటీఆర్ ఏ అధికారంతో పేపర్ లీకేజీ అంశంపై ప్రెస్ మీట్ పెడుతారు? ఆయన ఏమైనా కమీషన్ పీఆర్వోనా లేక సీట్ అధికారుల బాద్యుడా అని ఎద్దేవా చేశారు. దమ్ముంటే కేటీఆర్ గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో పాసైన అభ్యర్థుల వివరాలు, మార్కులు, కటాఫ్ మార్కుల వివరాలు ప్రకటించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌చౌహాన్, రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యాం, మహిళా నాయకురాలు, దాసరి ఉష, రజిత, కన్నం, సునీల్ తదితరులు హాజరయ్యారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రాయపర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అంగన్వాడీ సూపర్వైజర్ మాధవిలత అన్నారు.సోమవారం మండలంలోని మురిపిరాల ఎక్స్ రోడ్ అర్ అండ్ ఆర్ ఎస్సీ కాలనీ సుభాష్ తండాలలో పోషకాహారం,చిరుధాన్యాల ప్రధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తప్పనిసరి అని,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిరక్షరాస్యత అవగాహన లోపంతో చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు సరైన ఆహారం తీసుకోవడం వల్ల అనేక రుగ్మతలకు గురవుతున్నారని తెలిపారు. అందుకోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు పోషకాలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, ఆరోగ్యంపై అంగన్వాడి టీచర్లు శ్రద్ధ తీసుకొని బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని కోరారు. వీహెచెఎస్ఎన్‌డీలో వైద్యాధికారులు సహకారంతో గర్భిణులు, బాలింతలు, చంటి పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, అంగన్వాడీ టీచర్లు, నాగపురి అరుణ, సీహెచ్ శశికళ, సుగుణ, ఆశా వర్కర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## ఊరురా అభివృద్ధి... గడపగడపకూ సంక్షేమం..

**ఒక్కకేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం..**

**పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికునిలా నిలబడాలి**

**- ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోలుగా తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 43, 44, 45 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బట్టుపల్లిలోని ఏజీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కడిపికొండ నుండి బట్టుపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో తొమ్మిదెండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసిఆర్ అని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు చాయ శక్తులు కృషి చేస్తున్నారని వెల్లడించారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న కార్యకర్తల కృషి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపడుకుంటానని హామి ఇచ్చారు. ఇతర రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికలు, రాజకీయ ప్రయోజనాలకే పాకలాడుతున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి మరో సారి కేసిఆర్ నాయకత్వం అవసరమని స్పష్టం చెశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబందు సమితి అధ్యక్షురాలు లలితయాదవ్, కూడా మాజీ చైర్మన్ మర్రి యాధవరెడ్డి, స్థానిక కార్పొరేటర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

రాయపర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక.. మన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తలొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను మండల కేంద్రలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి జడ్పీటీసీ రంగుకుమార్‌గౌడ్, పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మండల కోఆప్షన్ మెంబర్ ఆశ్రఫ్‌పాషా, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.




## ఆలస్యం లేకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ శాఖల సంబందించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్‌లు ఇట్టి దరఖాస్తులను తొసుకొని, వీటిపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి ద్వారా మొత్తం 92 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు.

## ఘనొగా దొడ్డి కొమురయ్య జయంతి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:




మానవ విమోచన పోరాటాల్లో భూమిని పోరాట ఎజెండాగా మార్చిన ఘనత దొడ్డి కొమురయ్యకు చెందుతుందని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్, కూడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్‌లు అన్నారు. సోమవారం కలెక్టర్ ప్రాంగణంలో అధికారికంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, కూడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వెట్టి చాకిరికి, బానిసత్వానికి వ్యతిరేకంగా తొలి తిరుగుబాటు బావుటా ఎగురవేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు, అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, డీపీవో జగదీశ్వర్, సీపీవో సత్యనారాయణరెడ్డి, డీఎండబ్ల్యూవో శ్రీనివాస్, టీజీవో కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్

పర్వతగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండలంలోని కొంకపాక గ్రామంలో ఖమ్మం జిల్లాకు చెందిన మైనార్టీ దాతలు స్వచ్ఛందంగా మజీద్ నిర్మించడానికి ముందుకు రాగా, సర్పంచ్ వర్కాల రమేష్, ఎంపీటీసీ మోహన్ రావు, మండల కోఆప్టెడ్ సభ్యులు షబ్బీర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ మధుసూదన్ రావులతో కలిసి జిల్లా కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలీ, ఖమ్మం ముస్లిం దాతలు, మత పెద్దలు అబూబకర్, మోయిన్ యాకుబ్, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ రాజు, వివేక్, దండు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని గెస్ట్ హౌస్‌లో దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్ దీప్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో మహానుభావులు మన దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి, జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. నర్సంపేట పట్టణం మోడల్ సిటీలో భాగంగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ కాంష విగ్రహాన్ని, పాకాల సెంటర్లో గుర్రం జాషువా కాన్స విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. నర్సంపేట పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ప్రజా సంఘాలన్ని కలిసి ముందుకు రావాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలే జీవిత చరిత్రలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. సమావేశంలో రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి డేవిడ్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీర ప్రకాష్, ఎమ్మార్పీఎస్ టీఎస్ డివిజన్ అధ్యక్షులు మైసూ శోభన్ మాట్లాడుతూ సమాజిక అసమానతలను తొలగించడానికి మహానుభావుల కృషిని ఏ రోజు మరువ కూడదని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు




జగ్జీవన్ రావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించడానికి అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. నర్సంపేట పట్టణంలో 250 పడకల నూతన ఆసుపత్రి భవనానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరును నామకరణం చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బోయిని నారాయణ, దళిత రత్న బోట్ల కేదారి, చిర్ర సారయ్య, గణిపాక సదానందం, కో కన్వీనర్లు తడుక విజయ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు గుంటి శ్రీనివాస్, అందే రవి, కల్లెపెల్లి సురేష్, నవీన్, యాకుబ్, సాంబచ్చ, సదానందం, ప్రభాకర్, బాబు, అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల కంటే తపాలా శాఖలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం



నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

బ్యాంకుల కంటే తపాలా శాఖలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు, కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు. ఇటీవల భారత ప్రభుత్వము, తపాలా శాఖలో ఉన్న అన్ని రకాల పొదుపు ఖాతాల యొక్క వడ్డీ రేట్లను భారీగా పెంచింది. ఈ పెరిగిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తున్నట్లు నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్, యస్. రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతము పెరిగిన పోస్ట్ ఫీసు సేవింగ్ ఖాతా యొక్క వడ్డీరేటును 4 శాతం గాను, రికరింగ్ డిపాసిట్ 6.2 శాతం, 6.9 శాతం, 7.0 శాతం, 7.5 శాతంగా పెంచినారు. నెలవారి ఆదాయ పథకం వడ్డీరేటు 7.1 శాతం నుండి 7.4 శాతంగా, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ పథకము యొక్క వడ్డీ రేటు 8.0 శాతం నుండి 8.2 శాతంగా పెంచినారు. కిసాన్ వికాస పత్రము వడ్డీ రేటు 7.2 శాతం నుండి 7.5 శాతంకు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ వడ్డీరేటు 7.0 శాతం నుండి 7.7 శాతంకు, అత్యదిక అధరణ పొందిన, బాలికల అభివృద్ధికి ప్రవేశ పెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం యొక్క వడ్డీరేటును 7.6 శాతం నుండి 8.0 శాతంగా పెంచినారు. మహిళల కోసం సరికొత్త పథకము మహిళా సమ్మాన సేవింగ్స్ సర్టిఫికేట్. మహిళల స్వయం అభివృద్ధి ద్యేయంగా కేంద్ర ప్రభుత్వము పోస్టల్ శాఖ ద్వారా సరికొత్త పథకము మహిళా సమ్మాన సేవింగ్స్ సర్టిఫికేట్ ను ప్రారంభించింది. ఈ 2023 సంవత్సరపు బడ్జెట్‌లో ఈ కొత్త పొదుపు పథకం ప్రత్యేకంగా మహిళల కోసం ప్రవేశపెట్టబడింది. ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ.1000 గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టుకోవచ్చు. రెండు సంవత్సరాల పెట్టుబడికి గాను ప్రస్తుత ఆకర్షనీయమైన వడ్డీ 7.5 శాతంగా నిర్ణయించినారని, ఈ పోస్టాఫీసు పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ యస్. రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, మెయిల్ ఓవర్ సీర్ అశోక్, వీరభద్రయ్య, సురేష్, రవి, అనూష, లావణ్య, మరియు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలి




నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశము నర్సంపేట పట్టణంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ ఆర్ ఎల్ మూర్తి హాజరై మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగి ఇన్ని రోజులు అవుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. 30లక్షల మంది నిరుద్యోగులు నేడు అయోమయానికి గురవుతున్నారని అప్పులు చేసి పస్తులు ఉండుకోంటు గ్రామీణ ప్రాంతం నుండి హైదరాబాద్ పట్టణంలో నాన అవస్థలు పడుతూ ఉద్యోగ సాధన ద్యేయంగా కష్టపడుతున్న నిరుద్యోగుల ఆశలు ఆగమైపోయినయని అన్నారు. లీకేజీ వ్యవహారం పైన సిటీ విచారణ కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేపర్ లీకేజీ వలన నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి నెలకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. బోర్డు సభ్యుల నుండి చైర్మన్ దాకా అందరినీ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ పారదర్శకంగా జరిపి ఎంత పెద్ద వ్యక్తులు ఉన్న కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, జిల్లా నాయకులు మానస, రాకేష్, ప్రశాంత్, వినోద్, తరుణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందికి సిపిఆర్‌పై అవగాహన సదస్సు



చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సీపీఆర్ విధానం ద్వారా గతంలో ప్రాణాపాయం నుండి బయటికి వచ్చిన విషయం తెలిసిందే. సీపీఆర్ పట్ల అవగాహన పెంపొందించాలంటూ ప్రభుత్వ ఆదేశాల మేరకు చెన్నారావుపేటలోని రైతు వేదికలో చెన్నారావుపేట, నెక్కొండ, అలంకానిపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది హాజరయ్యారు. ఇందులో పాల్గొన్న నర్సంపేట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్, వర్ధన్నపేట డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.గోపాల్‌రావులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సీపీఆర్ విధానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రాణాపాయంలో ఉన్న వారికి చాతిలో నొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా పడిపోయిన వారికి ఈ విధానం ద్వారా ప్రాణాపాయం తప్పుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది ఈ విధానాన్ని అమలు చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ విజయ, వైద్యాధికారులు డాక్టర్ ఆచార్య, సరోజన, రాహేలా తదితరులు పాల్గొన్నారు.




# నేడు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ సంస్థగత ఎన్నిక

**మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్**



నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

కాంగ్రెస్ (ఐ) పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఎన్నిక మంగళవారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించబడునని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేము సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ (ఐ) పార్టీ కమిటీని ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఎన్నుకోనున్నట్లు, ఈ కమిటీలో యువకులకు ఎక్కువగా అవకాశం కల్పిస్తున్నట్లు, కాంగ్రెస్ (ఐ) పార్టీ ఎజెండా, జెండాను ప్రజలలోకి మరింత చురుకుగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజా సమస్యల పరిష్కారం కోసం చురుకైన పాత్ర పోషిస్తూ, పార్టీ అభివృద్ధికి తోడ్పడే నూతన యువ కిశోరాలను, రాజకీయ యతురతతో గెలిచే సత్తా ఉన్న నాయకత్వ నిర్మాణంతో ప్రజల్లోకి వెళ్లేందుకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసే రథసారధులకు మరింత బాధ్యతలు పెంచేందుకు, వారి లక్ష్య సాధనకు నూతన కమిటీని ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. కావున నర్సంపేట పట్టణంలోని 24 డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, మహిళా సంఘాల నాయకులు, యువజన, విద్యార్థి, కిసాన్ సెల్, ఐఎన్‌టియుసి నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, అందరూ తప్పక హాజరు కాగలరని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ కమిటీతో పాటు పట్టణ అనుబంధ సంఘాలను కూడా ఎన్నుకోనున్నట్లు ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ తెలిపారు.

# ప్రయాణికులు దాహార్తి కోసం ఇబ్బందులు పడవద్దు

దుగ్గొండి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ప్రయాణికులు వేసవిలో దాహార్తి కోసం ఇబ్బందులు పడవద్దని స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో సోమవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో బాటసారులు, పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు దాహార్తి కోసం ఇబ్బందులు పడకుండా ఉండాలని ఏర్పాటు చేస్తున్నామన్నారు. చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి కొంగర అరుణ రవి, మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగడి ఆదాయాన్ని రక్షించడి

– కౌన్సిలర్ గంప సునిత

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటి పరిధి 11వ వార్డులో ఉన్న అంగడి వేలం ఆదాయాన్ని పరిరక్షించాల్సిన అవసరం అధికారులపై ఉందని 11వ వార్డు కౌన్సిలర్ గంప సునిత రఘునాథ్ తెలిపారు. సోమవారం ఆమె మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి అంగడి వేలంలో కాంట్రాక్టు దక్కించుకున్న వారి నుంచి డబ్బులు కట్టించుకోవడంలో అధికారులు విఫలమయ్యారని రూపాయలు లక్షల ఆస్తిని కాంట్రాక్టర్ల నుంచి రద్దు చేయడం విరమించి కలెక్టర్‌కు పంపడం సరికాదన్నారు. తన వార్డులో ఉన్న సంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తాను స్పందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంత వేలం పాటలో బాకిపడిన గుత్తేదారుల నుంచి డబ్బులను వసూలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

# కాటాపురంలో తిరుగుపండుగ ఉత్సవాలు ..!

**-సీతారాములను వైభవంగా ఊరేగింపు నిర్వహణ**

**-వసంత సేవలో ఊరూర భక్తుల కోలాహలం**





**తాడ్వాయి, ప్రభాతవార్త :** సీతారాముల కళ్యాణంలో భాగంగా తిరుగువారం పండుగను ఎంతో వైభవంగా నిర్వహించారు. తాడ్వాయి మండలంలోని కాటాపురంలో రామాలయం వద్ద నుండి బెస్త గుంపు, ఐలాపురం, ఎస్సీ కాలనీ, గౌడ కాలనీ,బీసీ కాలనీ, డబుల్ బెడ్‌రూం కాలనీ ఏరియాలలో సీతారాములను ఊరేగింపు చేస్తూ వసంతసేవను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దిడ్డి మోహన్‌రావు ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వసంత సేవతో పాటు రంగురంగులను చల్లుతూ ఆనందోత్సాహాల నడుమ ఊరేగింపులు నిర్వహించారు. ఉదయం నుండి మొదలుకొని సాయంత్రం 6 గంటల వరకు ఆయా ఏరియాలలో ఊరేగింపు నిర్వహించగా మహిళా భక్తులు మంగళ హారతులు పట్టి సీతారాముల దీవెనలను పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుసుమ వెంకటేశ్వర్లు, కాయితి బ్రహ్మాచారి, ముట్టెని లక్ష్మయ్యా, చిలకమారి రవి, ఎం.ఎన్.చారి, పల్నాటి సత్యం, బేసోజు కోటయ్యా, వెల్డింగ్ రాజు, తోట రఘు, దిడ్డి నర్సింహాయ్యా, మద్దూరి రాములు, దిద్ది మల్లికార్జున్, మేడిశెట్టి పురుషోత్తం, తడిక హరీష్,మైపతి గోపాల్, దానుక నర్సింహారావు, తోట నర్సయ్యా, అల్లె వెంకటేశ్వర్లు, చిన్నపిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..!



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** బుట్టాయిగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన చాలా అద్భుతంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సునార్కని నరసింహారావు అన్నారు. విద్యార్థుల్లో అత్యంత ప్రతిభ దాగుందని, విద్యార్థులు చాలా కష్టపడి చదివి గొప్ప అధికారులు కావాలని అన్నారు. అలాగే విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థులను పంపించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉచితంగా నాణ్యతగా ఉన్నాయని, ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి అన్నారు. తను సైతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఈ స్థాయికి వచ్చానని ప్రధానోపాధ్యాయుడు అన్నారు. తమ పాఠశాలకు బుట్టాయిగూడెం గ్రామస్తులు సహకరిస్తే పాఠశాల వసతులతో పాటు అత్యంత నాణ్యతతో కూడిన విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత వారి లక్ష్యానికి చేరేంతవరకు నా వంతు కృషి చేస్తా

**-మున్సిపల్ కమిషనర్ భూక్య సింగ్**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** కన్నాయిగూడెం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు గ్రూప్ 2, గ్రూప్ 4, ఎంసెట్‌లకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను సుమారు 60 మందికి ప్రజాసేవకులు భూక్య దేవ్‌సింగ్ అందించారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా ములుగు నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు దాదాపు 9000 మంది పైచిలుకు గ్రూప్ 1, ఎస్సై, కానిస్టేబుల్‌లకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్, గత మూడు నెలలుగా గ్రూప్ 2, గ్రూప్ 4లకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నానని, ఈ ములుగు నియోజకవర్గంలోని ప్రతి మారుమూల ప్రాంతంలో పుట్టిన ప్రతి బిడ్డ బాగుండాలని, వారి భవిష్యత్తు నిలబెట్టాలని ఎంతో కష్టపడి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నానని అన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులను నింపడం కోసమే నా జీవితాన్ని అంకితం చేస్తానని అన్నారు.

## ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

**-పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ అల్లం రాజ్‌కుమార్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఇన్సులేటర్లు ఉపాధ్యాయులు ఉన్నతాధికారులు ఎంతో పగడ్బందీగా పరీక్షలను నిర్వహిస్తున్నారు. మండలంలోని పసర గోవిందరావుపేట సెంటర్‌లో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరికి వైద్య సౌకర్యం కోసం ఒక క్యాంపును హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు 144 స్టేషన్ అమరలో ఉంటుందని ఎస్ఐ కరుణాకర్ రావు తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఎస్ఐ కరుణాకర్‌రావు, తహసిల్దార్ అల్లం రాజకుమార్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు లేకుండా జాగ్రత్తపరిచారు.

# ములుగు వార్త


## సమస్యల పరిష్కారానికి కృషి చేయండి: పీవో



**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన గిరిజన దర్బార్‌లో సోమవారం గిరిజనులు పలు వినతులను పీవో అంకిత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండలం, రంగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అశ్విని తమ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ, ఎస్టీ కాలనీలకు సీసీ రోడ్లు, వీరాపూర్ గ్రామానికి కూడా సీసీ రోడ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మల్లంపల్లిలోని శ్రీనగర్‌కు చెందిన శ్వేత తాను డిటిడిఓ హన్మకొండ కార్యాలయంలో 2008 నుంచి 2019 వరకు డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేశానని, కోవిడ్ కారణంగా, కొన్ని అనివార్య కారణాల వల్ల విధులకు హాజరు కాలేకపోయాయని, జీవనోపాధి కోల్పోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా ఉందని, పిల్లల చదువుల కోసం ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాకు మళ్లీ డిటిడివో కార్యాలయంలో కానీ, పిఇటిసి కార్యాలయంలోగానీ, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో లేక గురుకుల పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా, లేదా జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోంగా ఇప్పించాలని వినతిపత్రం అందజేయడంతో పలు సమస్యలపై పలువురు గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వసంతరావు, డిడి పోచం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మావోల లేఖల కలకలం

**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:**



ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో మావోయిస్టులు సోమవారం తెలవారుజామున పలు కూడళ్ల వద్ద వదిలిన లేఖలు కలకలం రేపాయి. ఇన్‌ఫార్మర్‌లు తమ పద్ధతులు మార్చుకోకపోతే శిక్ష తప్పదంటూ సీపిఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ కామ్రెడ్ వెంకటేష్, యాక్షన్ టీమ్ కమాండర్ భద్రుల పేరిట వాల్ పోస్టర్లు వెలవడంతో ఏజెన్సీ ప్రాంతంలో కలకలం రేపింది. ఏటూర్‌నాగారం, రామన్నగూడెం, చిన్న బోయినపల్లి గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు తమ పద్ధతి మార్చుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ వాల్ పోస్టర్లు వెలిశాయి.పోలీసులు అడవులలో కూబ్లింగ్ నిలిపివేయని లేని పక్షంలో అధికార పార్టీల నాయకులను వదిలిపెట్టేది లేదని లేఖలలో హెచ్చరించడం జరిగింది. మావోయిస్టుల వాల్ పోస్టర్లు వెలసిన సమాచారం మేరకు పోలీసులు వాటిని తొలగించడం జరిగింది.

## టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్, బోర్డుసభ్యులను బర్తరఫ్ చేయాలి



డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ ఘటనపై సోమవారం కేయూ ప్రధాన గ్రంథాలయం ఎదురుగా బహుజన స్టూడెంట్ ఫెడరేసన్ ఆధ్వర్యంలో కేయూ ఇన్‌చార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థి నిరుద్యోగుల భరోసా సభకు ముఖ్య అతిథిగా బీఎస్‌పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఐటీవేల కాలంలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసన కార్యక్రమంలో కేసీఆర్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల పాలైన విద్యార్థి నాయకులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ బోర్డును ప్రక్షాళన చేసి టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని అలాగే సభ్యులను తొలగించాలని వారుడిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ ఘటనపై ఈడీ లేదా సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థి నిరుద్యోగులు అమ్మనాన్నలకు దూరంగా లైబ్రరీలో కుర్చీకే పరిమితమై ఎన్నిసమస్యలు ఉన్నా ఉద్యోగ సాధనే లక్ష్యంగా పెట్టుకుని కఠోర దీక్షలో నిమగ్నమై ఉండి చదువుతుంటే అధికార పార్టీ నాయకులు మాత్రం ప్రశ్నపత్రాలను అమ్ముకోవడంలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. కుమార్తెకు ఢిల్లీ లిక్కర్‌స్కాంలో ఈడీ నోటీసులు ఇచ్చిన వెంటనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ పేపర్ లీకేజీ ఘటనపై ఇప్పటివరకు స్పందించకపోవడం వెనుకాల ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. వెంటనే మంత్రి కేటీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను నింపకుండా యూనివర్సిటీలకు తగినన్ని నిధులు కేటాయించకుండా తన మిత్రులకు ప్రైవేటు యూనివర్సిటీలను కట్టబెట్టి విద్యను వ్యాపారం చేసి పేదప్రజల చదువుకు దూరం అయ్యేలా చేస్తున్నారని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రశ్నించిన విద్యార్థులపై తప్పుడు కేసులు నమోదు చేసి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. రానున్న రోజుల్లో కేసీఆర్‌కు తగిన బుద్ధిచెప్పాలని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి బహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని వారు ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కేయూ జాక్‌చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, నాయకులు గుగులోతు రాజునాయక్, విజయ్‌కన్నా, నరసింహారావు, మందా నరేష్, కాడపాక రాజేందర్, ఒంటేరు చక్రి, బొల్లెమధుకర్, కళ్లపెల్లి ప్రశాంత్, బొట్ల తేజ, అరేగంటినాగరాజు, రమేష్,కాశీనాథ్, బీఎస్‌పీ పార్టీ నాయకులు వెంకటేశ్,రవికుమార్, శ్యాం, రాజు,సారయ్య, భిక్షపతి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసమే పోలీసులు

### జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్, ఏప్రిల్03, ప్రభాతవార్త**

ప్రజల రక్షణకోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయా మండలాల నుండి వచ్చిన బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు ముందుండి ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల కర్తవ్యం అని అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి పోలీస్ అధికారి పనిచేయాలని, బాధితుల పిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రతిరోజు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించేందుకు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

**దుగ్గొండి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో 34 మంది పదో తరగతి పరీక్షలు వ్రాస్తున్నారు. విద్యార్థులందరు హాజరయ్యారు. మల్లంపల్లిలో 126 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఒక్క విద్యార్థి గైర్హాజరయ్యారు. ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ పరీక్షా సెంటర్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరారు.

**చెన్నారావుపేటలో....**

పదో తరగతి వార్షిక పరీక్షలు మండలంలో సోమవారం ప్రశాంతంగా మొదలయ్యాయి. ఈ మేరకు చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు అమీనాబాద్ మాడల్‌పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చెన్నారావుపేటలో 139 మంది, అమీనాబాద్‌లో 200 మంది విద్యార్థులకు గాను వంద శాతం హాజరైనట్లు అధికారులు పేర్కొన్నారు.కాగా ఆయా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల కోసం సిబ్బంది తగిన ఏర్పాట్లు, వైద్య సిబ్బంది మెడికల్ కిట్లతో సిద్ధంగా ఉన్నారు. కరోనా తీవ్రత పెరుగుతున్నందున విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**నల్లబెల్లిలో...**

పదో తరగతి పబ్లిక్ పరీక్షా సోమవారం ప్రారంభం కాగా మండలంలోని మూడు సెంటర్లను అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల, రుద్రగూడెం సెకండరీ పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని నిర్వహించారు. మొత్తం తెలుగు, ఇంగ్లీషు మీడియాలలో 391మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇందులో బాలికలు 174మంది బాలురు 217 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ సిబ్బంది, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో పాటు 144 సెక్షన్‌ను ఉన్నతాధికారుల ఆదేశానుసారం నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ సందర్శించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కావద్దని విద్యార్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. మూడు పరీక్షా కేంద్రాలలో నూటికి నూరు శాతం విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ పేర్కొన్నారు.






## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

### 3,163 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు

### ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని



**ములుగు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలలో 3,170 మందికి గాను 3,163 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని పర్యవేక్షణలో పరీక్షా కేంద్రాలను మొదటి రోజు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ వై.వి గణేశ్, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్‌లు సందర్శించారు. పరీక్షా కేంద్రాలను సందర్శించిన వారిలో ఫ్లయింగ్ స్క్వాడ్ విజయమ్మ, ఏసీజీఈ అప్పని జయదేవ్ తదితరులు ఉన్నారు.

## ఈ ఏడాది 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి: సీఎండీ శ్రీధర్



**కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ఈ ఏడాదిలో ప్రారంభం కానున్న నాలుగు కొత్త ఓసీల నరుంచి నిర్దేశిత ఉతనపత్తిని సాధించడం అత్యంత కీలకమని సంస్థ సీఎండీ శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లతో అన్ని ఏరియాల జీఎంలతో సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరంలో సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 671 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 418 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ సాధించడం పట్ల హర్షం ప్రకటిస్తూ ఏరియాల జీఎంలకు, కార్మికులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఐదు ఏరియాల, 11 ఓసీలు, 8 గనులు నూరుశాతం కన్నా ఎక్కువ ఉతనపత్తి చేశాయని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈ భారీ లక్ష్య సాధనలో అన్ని అనుమతులు లభించిన ఒడిశా రాష్ట్రంలోని నైనీ ఓసీ, కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లెందులోని జేకే వోసీ విస్తరణ గని, గోలేటి ఓసీ నుంచి తీసే 104 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చాలా కీలకం అన్నారు. నైనీ బగ్గు బ్లాక్‌కు అన్ని అనుమతులు లభించాయని, ఆ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరింత సహకరిస్తే అక్కడ ఈ ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు, వచ్చే ఏడాది 100 లక్షల టన్నులు, ఆ తర్వాత నుంచి ఏడాదికి 150 లక్షల టన్నుల చొప్పున బొగ్గు ఉతనపత్తి చేసే అవకాశం ఉందన్నారు. అలాగే కొత్తగూడెంలో వీకే ఓసీకి సంబంధించి దాదాపు అన్ని అనుమతులు సాధించామని, అటవీ అనుమతులు కూడా రానున్నాయన్నారు. కేంద్రం వేలంలో ఉంచిన సింగరేణికి సంబంధించిన నాలుగు గనులు కూడా తిరిగి సింగరేణికే కేటాయించేందుకు సానుకూలత కనిపిస్తోందని అన్నారు. దీనిని సాధ్యమైనంత త్వరగా వేగవంతం చేయడానికి ప్రత్యేక కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడ ఉత్పత్తికి అవకాశం ఉందో అక్కడ మరింత ఎక్కువ శ్రద్ధ వహించి ఉత్పత్తిని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బలరాం, డి.సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, అడ్వైజర్ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జే.ఆల్విన్, ఎం.సురేష్, జీఎం నరసింహారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా మహాఅన్నదాన కార్యక్రమం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్లోని శ్రీరామలింగేశ్వరస్వామి గుడి దగ్గర శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఐదు రోజుల పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఐదవ రోజు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్నేహశీలి గందె నవీన్‌కుమార్‌గుప్తా విచ్చేసి మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో బోయిని రవి, తాటికొండ రాము, కుక్కడప్పు దయాసాగర్, బిట్ల శేఖర్, టి.మణికంఠ, చిట్టిమల్ల వెంకటేష్, సీతారామ పరపతి సంఘం సభ్యులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన పోషణ పక్షోత్సవాలు



**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 03:**
పోషణ పక్షోత్సవ ఉత్సవాలు ఉర్సు సెక్టార్ ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్ట్ సైపరవైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. సోవారం 32వ డివిజన్ కార్పోరేటర్ పల్లం పద్మ రవిందర్, 33వ డివిజన్ కార్పోరేటర్ ముస్కమల్ల అరుణ సుధాకర్, 42వ డివిజన్ కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్‌లు ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం చిరుధాన్యాలు తినడం వలనే ఎలాంటి రోగాలు రాకుండా అప్పటి మనుషలు బతికారని అలాంటి ఆరోగ్యం కావలంటే అలాంటి ఆహార అలవాట్లకు అలవాటు పడాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు పిల్ల తల్లులకోసం ఎంతో శ్రమిస్తున్నారని వారి సేవలు అభినంద నీయమని కొనియాడారు. ఎప్రిల్‌లో అంగన్వాడి టీచర్లు వారి వారి పరిధిలోని అన్ని గ్రుహాల్లో సర్వే చేయాలని ఏ ఒక్క ఇంటిని వదిలి పెట్టకూడదని అన్నారు. అనంతరం మహిళలకు వంటల పోటీలు నిర్వహించి, నలుగురు పిల్లలకు విధ్యాభ్యాసం చేయించి, ఆరోగ్యవంతమైన పిల్లలకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపివో విశ్వజ, సూపర్‌వైజర్లు సుజన, రమాదేవి, మాధవి, ఎన్జీవో కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, జోష్ణ, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు, విజయలక్ష్మి, రాధా, జయ, స్వరూప, సుకన్య, మమత, రాణి, జ్యోతి, సవిత, వినిత పిల్ల తల్లుఉ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత్ర శకం 45 కెలండర్ ఆవిష్కరంచిన తూర్పు ఎమ్మెల్యే



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
త్రైత్ర శకం 45 తెలుగు ఉగాది క్యాలెండర్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రైత సిద్దాంతం గుర్చి ఎమ్మెల్యే నరేందర్‌కు వివరించడంతో పాటు త్రైత సిద్ధాంతం అంటే మూడు ఆత్మల సిద్ధంతం అని, ఈ విషయాన్ని మూడు దైవ గ్రంధాలైనా ప్రథమ దైవ గ్రంధం భగవద్గీత, పరిశుద్ద బైబిల్, పవిత్ర ఖురాన్ గ్రహముల నందు తెలియజేయడం జరిగింది. ఆయనకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎమ్మెల్సీలను మర్యాదపూర్వకంగా కలిసిన తూర్పు ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం జరిగిన జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబందించిన పూర్తి వివరాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడురోజుల్లో తెలంగాణ క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి



**కమలాపూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 03:**
మండల కేంద్రంలోని 12 గ్రామ పంచాయితీల్లో మూడురోజుల్లో తెలంగాణ క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అదికారి జి.పల్లవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణాలను సర్పంచులు, గ్రామకార్యదర్శులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాదన్నపేట, లక్ష్మీపూర్, జుజునూర్, మర్రిపల్లి, కొత్తపల్లి, రాములపల్లి, పంగిడిపల్లి, గ్రామల సంధర్శన అనంతరం ఆయ గ్రామల పంచాయితీ కార్యదర్శులు మూడు రోజల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణలాకోసం స్థలాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ స్థలం దొరకని పక్షంలో ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాంగణాను ఏర్పాటు చేమాలని సూచించారు. ఇప్పటి వరకు క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేయని భీంపల్లి, లక్ష్మిపూర్, గునిపర్తి, మాదన్నపేట, గోపాల్‌పూర్, పంగిడిపల్లి, ఉప్పల్‌పల్లి, కొత్తపల్లి, నేరెల్లా, రాములపల్లి, జుజునగర్, గ్రామల సర్పంచులు వెంటనే క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ఉఫాది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటుగో బెటాలియన్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**మామునూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 03:**
మామునూర్ పోలీస్ నాలుగో బెటాలియన్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సంధర్బంగా నాలుగో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు డి.నరేందర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, జయరాం రాంబాబుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు అర్పిచారు. అనంతరం వారు మాట్లాడుతూ 1946, 48 కాలంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బాగంగా ఉవ్వెత్తున ఎగిసిన కడివెండి గ్రామంలో ఆంధ్ర మహాసభ నిరసన కార్యక్రమంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. వృత్త రీత్య గొర్రెల కాపరి అయినప్పటికి కమ్యూనిష్టు బావాజాలంతో దొరల పెత్తనాన్ని వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గర్వించ దగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు పురుషోత్తం, ఎవిఎన్.రెడ్డి, చంద్రన్న, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, అశోక్, ఆర్ఎస్ఐలు మినిస్ట్రీ స్టాఫ్, మెడికల్ స్టాఫ్, బెటాలియన్ అధికారులు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు



**నడికూడ,ప్రభాతవార్త:**
చత్రపతి శివాజీ మహారాజ్ 343 వ వర్ధంతి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలోని శివాజి విగ్రహానికి తెలంగాణ బీసి రైతు సంఘం రాష్ట్ర అద్యక్షుడు వరికెల కిషన్‌రావు,ఆరె సంక్షేమ సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్ పూల మాలవేసి నివాళులు అర్పించారు.స్వరాజ్య నిర్మాణం కోసం పాటుబడిన చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని,ఆయన ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.వీరితో పాటు నాయకులు వాంకె రాజు,వాంకె లక్ష్మయ్య,లోకటి శ్రీనివాస్,తోర్నె రాజేశ్వర్‌రావు,భాదరగాని శ్రీదర్,మోర్తాల పున్నచందర్ తదితరులు ఉన్నారు.




## జాతీయ సేవారత్న ఆవార్డు అందుకున్న రాజేశ్



**ధర్మాసాగర్ ప్రభాతవార్త ఎప్రిల్ 03:**
మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ప్రముఖ జర్నలిస్ట్ బొల్లెపాక రాజేశ్ జాతీయ సేవారత్న ఆవార్డును బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. హైద్రాబాద్‌లోని సుంధరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమి 6వ కాన్ఫరెన్స్‌లో సేవారత్న ఆవార్డురు రాజేశ్ అందుకున్నాడు. ఈ సంధర్భంగా నిర్వాహకులు మాట్లాడుతతూ రాజేశ్ వర్కింగ్ జర్నలిష్ట్‌గా పలు సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నాడని తనదైన శైలిలో సేవాకార్యక్రమాలు నిర్వహించాడని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విప్లవ గాయకులరాలు విమలక్క, ప్రముఖ రచయితలు కవులు కళాకారులు ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామి బ్రోహ్మత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

### పాల్గొన్న స్థానిక కార్పొరేటర్, ప్రముఖులు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభూగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆలయ వంశపారంపర్యం అర్చకులు, ప్రధాన అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడంతో పాటు పెద్ద రథం ఊరేగింపు కార్యక్రమం నగర పురవీదులలో ఎన్నో ఏండ్లుగా వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా సోమవారం శ్రీ గోవిందరాజస్వామి బ్రహోమ్సతవాలను పురస్కరించుకొని గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ అశ్వాపురం వేణుమాధవ్, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్, గంగు ఉపేంద్ర శర్మ చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు.

## 10వ తరగతి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తుండాలి

**భద్రాచలం ప్రభాతవార్త:**
10వ తరగతి పరీక్షలు ప్రారంభమైనందున ఆశ్రమ, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వాతావరణ పరిస్థితులను బట్టి వారికి వైద్య పరీక్షలు చేయిస్తూ ఉండి పరీక్షలు సక్రమంగా రాసేలా సంబంధిత ఏటీడీఓలు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇంచార్జ్ ఆర్సీఓ(గురుకులం) డేవిడ్‌రాజ్ అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా రుణాల అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ(పవర్) మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాల సిబ్బంది ప్రమీల బాయ్, వెంకటేశ్వర్లు, దుర్గయ్య, బాలమల్లు, రాజాచార్యులు, రాందాస్, అపర్ణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల దేశాయ్‌తో కలిసి నిర్వహించారు. అధికశాతం రెవెన్యూశాఖకు 33 దరఖాస్తులు రాగా, జిల్లా ఆస్పత్రికి ఒకటి, డీఎస్‌వోకు ఒకటి, డీఈవో, డీపీఆర్‌వో, ఫిషరీస్,ఎంపీడీవో దేవరుప్పుల శాఖలకు ఒక్కో దరఖాస్తు రాగా, డీఆర్‌డీవో, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ, ఇరిగేషన్,మున్సిపల్‌కు, ఐసీడీఎస్‌కు రెండేసి దరఖాస్తులు వచ్చాయని, పోలీసుశాఖకు నాలుగు దరఖాస్తులు వచ్చాయని మొత్తం 52దరఖాస్తులు సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితులు దరఖాస్తు చేసుకున్నారని, సంబంధిత అధికారులు దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డికొమురయ్య జయంతి వేడుకలు

**జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డికొమురయ్య జయంతి వేడుకలను జనగామ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ సిద్దిలింగం మాట్లాడుతూ అనంతరం దొడ్డికొమురయ్యను స్ఫూర్తిగా తీసుకుని నిరుపేదలకు న్యాయం అందించేందుకు కృషిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బాల్దె విజయ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ ట్రైన్‌ను జనగామ వరకు పొడిగించాలంటూ ఎమ్మెల్సీ లేఖ

**- లోకల్‌ట్రైన్ వేస్తే రైల్వేకు లాభం.. ప్రయాణీకులకు సౌకర్యం**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ**

యాదాద్రి వరకు వేస్తున్న లోకల్ ట్రైన్‌ను జనగామ వరకు పొడిగించాలని తదనుగుణంగా ఎంఎంటీఎస్ రైల్వే లైన్ లోకల్ ట్రైన్‌ను మంజూరు చేయించాలని ఈమేరకు ఈనెలలో తెలంగాణ పర్యటనకు రానున్న ప్రధాని నరేంద్రమోడీకి చెప్పి ఒప్పించాలని కేంద్ర సాంస్కతిక, పర్యాటక శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి లేఖద్వారా పేర్కొన్నారు. జనగామకు లోకల్ ట్రైన్ వేస్తే రైల్వేశాఖకు లాభం చేకూరుతుందని, ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. రాజధాని నగరం హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న జిల్లా కేంద్రాల్లో జనగామ ఒకటి. జనగామతోపాటు చుట్టు 50నుంచి 69కి.మీ.మేర పరిసర గ్రామాల నుంచి నిత్యం వేలాదిమంది హైదరాబాద్ వచ్చి వెళ్లుతుంటారని, జనగామ, ఆలేరు, భువనగిరి పట్టణాలతోపాటు పెంబర్తి, వంగపల్లి, రాయగిరి, బీబీనగర్, ఘట్‌కేసర్‌ల నుంచి కూడా జ్రలు నిత్యం ఈ రూట్‌లో రైలులో రాకపోకలు సాగిస్తున్నారనానరు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, చిరు వ్యాపారులు, హైదరాబాద్‌లో చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుని పొట్టపోసుకునే వారు వ్యక్తిగత పనుల మీద నిత్యం ట్రైన్ లో ప్రయాణాలు సాగిస్తు న్నారన్నారు. ఈ రూట్లలో ప్రస్తుతం నడుస్తున్న అందు బాటులో ఉన్న అతికొద్ది ట్రైన్‌లలోనే కిక్కిరిసి ప్రయాణాలు చేస్తు న్నారని, కొన్నిసార్లు రైలు డ బ్బా ల క ం వేలాడుతూ అత్యంత ప్రమాదకర ప్రయాణాలకు తెగిస్తున్నారని తెలిపారు. ఒకవైపు హైదరాబాద్ విశ్వనగరంగా విస్తరిస్తున్నదని, మరోవైపు జిల్లాకేంద్రం అయిన తరువాత జనగామ అటు వరంగల్, ఇటు కాజీపేట, ఇటు హైదరాబాద్‌లతో కలిసిపోయే అవకాశాలు ఉన్నాయని, ఈ దశలో హైదరాబాద్ నుంచి జనగామకు లోకల్‌ట్రైన్‌ను విస్తరిస్తే ఆల్‌రెడీ ఉన్న ట్రాక్స్ పైనే పెద్దగా ఖర్చు లేకుండానే నడపవచ్చునని తెలిపారు. తరువాత ఇదే ట్రైన్‌ను కాజీపేట, వరంగల్ వరకు విస్తరించవచ్చునని తెలపారు. ఈరోజు వేసే ఈ అడుగు ఎంతో ముందు చూపుతో వేసినట్లు అవడమేగాక భవిష్యత్ తరాలకు బాసటగా మారుతుందన్నారు. అటు రైల్వేకు లాభదాయకంగాను ఇటు ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందనాననరు. ఈ రైల్వే లైన్‌లో లోకల్ ట్రైన్ వేస్తే రోడ్లపై రద్దీకూడా తగ్గి ఈ రెండుదారుల్లో ప్రయాణాలు సులువవుతుందని, ఈ అంశాలను గమనించి గుర్తించి తగు నిర్ణయం సానుకూలంగా తీసుకుంటారని ఆశిస్తున్నామని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖద్వారా వివరించినట్లు తెలిపారు.

# బీజేపీ ఢిల్లీ గద్దె దిగేవరకు సీపీఐ పోరాటం ఆగదు

**-సీపీఐ జాతీయకార్యవర్గసభ్యులు చాడా వెంకట్‌రెడ్డి**




**జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**

ప్రజా వ్యతిరేక విధానాలు అమలుచేస్తూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నదని, బీజేపీని గద్దె దించే వరకు పోరాటం చేస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి అన్నారు. విభజన హామీలు అమలు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో బయ్యారం నుంచి చేపట్టిన ప్రజాపోరు యాత్ర సోమవారం జనగామకు చేరుకుంది. వడ్లకొండ క్రాస్ రోడ్డు వద్ద భారీ స్వాగతం పలికారు. అక్కడినుంచి పాదయాత్ర ప్రెస్టన్ గ్రౌండ్‌కు చేరుకుంది. వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అధ్యక్షత వహించగా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని మోడీ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టాన్నారు. ఆదాని ఆస్తులు ఒక్కసారిగా పెరగడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ఆదాని ఆస్తుల గురించి మాట్లాడేందుకు కమిటీ ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగసంస్థలను అప్పనంగా అమ్మేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై గౌరవం లేదన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతుందన్నారు. వరవరరావు, సాయిబాబా లాంటి వారిని జైల్లో పెటిినప్పుడే అర్థమైందన్నారు. బీజేపీ ఏఒక్క హామీ నెరవేర్చలేదని, విభజన హామీలను ఎందుకు తుంగలో తొక్కారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కుపరిశ్రమ, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ వంటి హామీలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. నీటి ప్రాజెక్టులకుజాతీయహోదా మరిచిపోయారని మండిపడ్డారు. వీటిపై కిషన్‌రెడ్డి, బండిసంజయ్ సమాధానం చెప్పాలన్నారు. సీపీఐ ప్రజలకోసమే పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీజేపీ విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈనెల 5న హన్మకొండలోజరిగే భారీ బహిరంగసభకు ప్రజలుపెద్దఎత్తున తరలిరావాలని కోరారు. రాజ్‌కుమార్, భిక్షపతి, విశ్వేశ్వరరావు, రమేష్,జ్యోతి, సుగుణమ్మ, భాషు మియా, సాయన్న, సదాలక్ష్మీ, శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

## జనగామ వార్త



## ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేయాలి

-జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

మండలంలోని క్లస్టర్ 1 సముద్రాలలో నేడు (మంగళవారం) జరగబోయే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంత చేసేందుకు పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులకు జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి సోమవారం దిశా నిర్ధేశం చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అందరికి కలిసికట్టుగా సమ్మేళనాలు నిర్వహించి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సింగపురం దయాకర్, మాచర్ల గణేష్, తోటసత్యం, గణేష్, రమేష్, మనోహర్, శ్రీనివాస్, ప్రసాద్, మల్లేశ్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**పాలకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతీ ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పలువురు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పోషణ్ పక్వాడ వారోత్సవాల సందర్భంగా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోషణలోపం లేకుండా ఉండేందుకు ప్రతీ ఇంటికి ఈ కార్యక్రమాన్ని చేరేవిధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని గ్రామాల్లో పోషణ లోపం లేకుండా ఉండేందుకు అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 20నుంచి ఏప్రిల్ 3వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకోసం అధిక పోషకాలు కలిగిన ఆహారం సామలు, కొర్రలు, అరికెలు, జొన్నలు, సజ్జలు, రాగులు, కుసుమలును తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. చిరుధాన్యాల్లో ఎక్కువశాతం విటమిన్స్ బి12, బి17, బి6 పీచుపదార్థాలు కలిగి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఎంపీడీవో అశోక్‌కుమార్, జిల్లా కోఆప్షన్‌సభ్యుడు ఎండి.మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, ఎస్ఐ యాకూబ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేసిన గుగ్గిళ్లనర్సయ్య



**లింగాలఘణపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**

మండలంలోని నేలపోగుల గ్రామానికిచెందిన సముద్రాల శ్రీనివాస్(35) ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని నేలపోగుల గ్రామ కాంగ్రెస్‌పార్టీ ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం వారికి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఓబీసీ సెల్ సభ్యులుజోగు రాజు, ఆకుల సత్తయ్య, బండిసోమయ్య, గొల్లకొమురయ్య, మైల ఉప్పలయ్య, సముద్రాల చంద్రమౌళి, సముద్రాల సోమశేఖర్, బోడ దావీదు, మల్యాల రాములు, చిన్నసోమయ్య, హరీష్, రాజు, భాస్కర్, శివశంకర్,భిక్షపతి, నాగరాజు పాల్గొన్నారు.

# మానవతా విలువలతో జీవించాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**
మండలంలోని నమిలిగొండ గ్రామశివారున గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రేణుక అధ్యక్షతన సామాజిక విలువలు, మానవతా విలువలు లక్ష్యం, విద్యార్థుల అభివృద్ధే దేశాభివృద్ధి, సామాజిక రుగ్మతలు మొదలగు అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం జరిగిన ఈసదస్సుకు స్వచ్ఛంద సేవా సామాజిక కార్యకర్త ఉత్తమ అవార్డు గ్రహీత బంక మాణిక్యారావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం మార్కులు సాధించాలన్నారు. భవిష్యత్‌లో మానవతా విలువలతో జీవిస్తూ సామాజిక రుగ్మతలను రూపుమాపాలన్నారు. ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకుని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు. సత్యం,



ధర్మం, న్యాయం ఈ గుణాలు కలిగి ఉండి రాక్షసత్వం నుంచి మానవత్వానికి మారాలన్నారు. విద్యార్థులు మత సామరస్యత కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అట్టరాజు, బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చిల్పూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**
మండలంలోని వెంకటేశ్వరపల్లి వద్ద ఎంఆర్‌ఆర్ నిధుల నుంచి రూ.319కోట్ల అంచనా వ్యయంతో వెంకటేశ్వరపల్లి పీఆర్ రోడ్డునుంచి వయా చిల్పూర్‌గుట్ట, మండలకేంద్రం మీదుగా వెంకటాద్రి పేట రోడ్డు వరకు బీటీ రోడ్డు పునరుద్దరణ పనులకు వెంకటేశ్వరపల్లి వద్ద జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు పార్టీ, ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతీ పనిని కూడా నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు, అధికారులను సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దివాకర్‌రెడ్డి, ఎంపీపీ సరిత బాలరాజు, గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండల అధ్యక్షుడు భూక్య రమేష్‌నాయక్, కోఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి, పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, రంగు హరీష్, రమేష్, అశోక్ తదితరలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన



**జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని వీవర్స్‌కాలనీ, జనగామ సెక్టార్ పరిధిలో పోషణ పక్షోత్సవ ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్ వైజర్ బి.పూర్ణిమ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరై మాట్లాడారు. అనంతరం చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తూ మిల్లెట్స్‌తో చేసిన ఆహారపదార్థాల ప్రదర్శన, మహిళల్లో కిశోర బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపంపై అవగాహన కల్పించారు. అనంతరం చేసిన రాగి లడ్డూలు, రాగుల జావ, జొన్నగటక, రాగిసంకటి పదార్థాలు ఎలా చేసుకోవలో అవగాహన కల్పించారు. 0–5సంవత్సరాల పిల్లలకు వెల్‌బేబీ షో నిర్వహించి ఆరోగ్యవంతమైన శిశువులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుర్రపు భూలక్ష్మి, పాకరమ, స్కూల్ హెచ్‌ఎం ఇస్టాఫ్, తల్లులు, కిశోర బాలికలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బీజేపీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తెలంగాణ పథకాలేవి

**-ఆత్మీయ సమావేశంలో నేతలు**



**జఫర్‌గడ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**
దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారా అని ఆత్మీయ సమ్మేళనం ఇన్‌చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని కూనూరు గ్రామం బీఆర్‌ఎస్‌పార్టీ మండల క్లస్టర్ 1 ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, వరంగల్‌ఎంపీ పసునూరి దయాకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌పార్టీ పార్టీ కుటుంబసభ్యులతో మమేకమైయ్యేందుకు కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోవడానికి పార్టీశ్రేణులను ఆత్మీయంగా కలుసుకోవడానికి సమావేశాలు నిర్వహించడంజరుగుతుందన్నారు. ప్రజాసంక్షేమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికికృషిచేయాలన్నారు. బీజేపీ నాయకుల మాటలుఎవరు నమ్మవద్దని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, ఎంపీపీ రడపాక సుదర్శన్,జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరిరాజు, వైస్‌ఎంపీపీకొడారి కనకయ్య, గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శంకర్, జక్కుల సంపత్, సుతారి అశోక్ పాల్గొన్నారు.

## హామీల అమలులో కేంద్రప్రభుత్వం విఫలం

**పాలకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**



కేంద్రం ప్రభుత్వం హామీల అమలులోపూర్తిగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు యాత్రలో భాగంగా సోమవారం ప్రజాపోరు యాత్రపాలకుర్తికి చేరుకుంది. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు విశ్వేశ్వరరావు జనగామ జిల్లా కార్యదర్శి రాజారెడ్డితోకలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే కేంద్రం అడుగుజాడల్లో పయనిస్తుందని ఆరోపించారు. అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండాకాలయాపన చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపట్ల ప్రజలను చైతన్యవంతం చేసేందుకే సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాజకుమార్, కర్రె భిక్షపతి, పంజాల రమేష్, ఆదిసాయన్న, జనార్దన్ సదాలక్ష్మి పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## మీటర్ సినిమా పాట లాంచ్ చేసిన జనగామ డీసీపీ



**జనగామ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**
పోలీసుల సేవకు గుర్తుగా మీటర్ సినిమా ఎంతగానో ఉపయోగపడుతుందని హీరో అబ్బవరం కిరణ్, హిరోయిన్ అతుల్య అన్నారు. ఈనెల 7వ తేదీన రిలీజ్ కాబోతున్న మీటర్ మూవీ సినిమా పాటను చిత్రబృందం జనగామ డీసీపీ కార్యాలయంలో డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌గౌడ్, సీఐలు శ్రీనివాస్,నాగబాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పోలీసుల పాత్ర ఎంతోగొప్పదని వారిసేవలకు గుర్తుగా ఈ సినిమా చాలా ఎమోషనల్‌గా ఉంటుందని, సినిమాను ప్రతీ ఒక్కరు చూసి ఆనందించాలని తెలియచేశారు. కార్యక్రమంలో మీటర్ మూవీ చిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణే లక్ష్యం - ఎమ్మెల్యే రాజయ్య



**జఫర్‌గడ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**
ఆరోగ్య తెలంగాణకోసం రాష్ట్ర సీఎం పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదిక ఐసీడీఎస్ శాఖ ద్వారా అంగన్‌వాడీ పోషన్ పక్షం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీటీచర్లు, హెల్పర్లు ను ఉద్దేశించి మీలో ముగ్గురు త్రిమూర్తులు ఉన్నారని వారిలో ఒకరు మాతృదేవోభవ అంటే అమ్మ, వైద్యోనారాయణ హరి అంటే వైద్యుడు, ఆచార్య దేవోభవ అంటే గురువు ముగ్గురు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేయాలన్నా అది మీ తోటే ప్రచారం అవుతుందని తెలిపారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రజలతో మంచి ప్రజాసంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్ నరేష్, ఎంపీటీసీలు రజిత, స్రవంతి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## కడవెండిలో ఘనంగా దొడ్డికొమురయ్య జయంతివేడుకలు

**దేవరుప్పుల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**
సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డికొమురయ్య ఆశయ స్పూర్తితో ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని ఎంపీపీ బస్వసావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్ల భార్గవి సుందర్ రాంరెడ్డి అన్నారు. భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాటం చేసి అమరుడైన తొలి అమరుడు దొడ్డికొమురయ్య 96వజయంతి సందర్భంగా మండలంలోని కడవెండిగ్రామంలో దొడ్డికొమురయ్య స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి దొడ్డికొమురయ్య కుటుంభీకులను శాలువాలతో సన్మానించి వేడుకలను నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దొడ్డికొమురయ్య జయంతి ఉత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పోతిరెడ్డి బెత్లినారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, పైండ్ల వెంకటరమణ, తాడూరి శ్రీనివాస్, మురళీధర్‌గుప్తా, దిండి కనకయ్య, లక్ష్మణ్, పరమేశ్వర్, పవార్‌నాయక్, చింత రవి, నగేష్, రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించడంలో అధికారులు విఫలం

## -సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

*టేకుమట్ల, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫ్లమయ్యారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సోమవారం ఆరోపించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో పిసిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి ఆకునూరి జగన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మల్లేష్ హాజరై మట్లాడారు ప్రస్తుత సీజన్లో కూలీలకు పనులు దొరకకు ఉమ్మడి వర ంగల్ జిల్లా వ్యాప్తంగా ఒక ప్రాంతం నుంచి మరోక ప్రాంతానికి కూలి పనుల నిమిత్తం ఆటోలలో, టాటా మ్యాజిక్లలో ప్రయాణం చేస్తున్న కూలీలు ప్రమాదాలు సంభవించి చనిపోతున్నారని, ఇటీవల కాలంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా



శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో కూలీలు ప్రయాణిస్తున్న వాహనం సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తున్న క్రమంలో ప్రమాదం జరిగి చనిపోయారని, ఆదివారం మొగుళ్ళపల్లి మండలంలో కూలీలు ప్రయాణిస్తున్న వాహనం బోల్తాపడి ప్రయాణికులు చనిపోయారని, అనేక చోట్ల ప్రమాదాలు సంభవిస్తున్న సంబంధిత పోలీస్‌శాఖ, ఆర్టిఏ అధికారులు మామూళ్ల మత్తులో తూగుతూ వాహన తలిఖీలను విస్మరించారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సంబంధిత అధికారులను ఎద్దేవా చేశారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో వలస కూలీల నివారణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించే వారిని, ప్రస్తుత వేసవి కాలంలో కూలీలకు పనులు కల్పించే ఎలాంటి ప్రణాళికలు చేపట్టకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాలయాపన చేస్తున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని నీరుగారుస్తూ నిరుపేద కూలీలకు పనులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో కూలీలకు పనులు కల్పిస్తూ రోజుకు 300 రూపాయల వేతనం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.

## బిజేపి ఓబిసీ ఆధ్వర్యంలో గోడ ప్రతుల ఆవిష్కరణ

*భూపాలపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



పల్లె పల్లెకు ఓబిసీ ఇంటి ఇంటికి బిజేపి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఓబిసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో బిఎంఎస్ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్ మాట్లాడుతూ..ఈనెల 6నుండి జిల్లాలోని అన్ని మండలాల్లో పల్లెపల్లెకు ఓబిసీ ఇంటింటికి బిజేపి కార్యాక్రమం ద్వారా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేయడంలో భాగంగా ఈయొక్క కార్యక్రమాన్ని ఓబిసీ ఆధ్వర్యంలో నిర్వహిచడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత పథకాలుగా చెబుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రజలకు నిజం తెలిపే విధంగా ఈకార్యక్రమాన్ని బిజేపి రాష్ట్ర శాఖ నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బట్టు రవి, ఎరుకల గణపతి, గీస సంపత్, కంబాల రాజయ్య, అజ్మీర రాజు నాయక్, పులిగుజ్జ రాజయ్య, బుర్ర వెంకటేష్, నాంపల్లి కుమార్, గంగాధర్ సమ్మయ్య, మాచర్ల రఘు, జాడీ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బహుజన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

### -జిల్లా బిసీ వేల్ఫేర్ అధికారిణీ టి.శైలజ

*భూపాలపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

సామాజిక ఉద్యమకారుడు, బహుజన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతిని సోమవారం జిల్లాకేంద్రంలోని జిల్లా బిసీ వేల్ఫేర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గొల్ల కుర్మా, యాదవ సంఘం నాయకులు చేపూరి ఒదేలు, అమృత అశోక్, ఇండ్ల రవి, కర్నటకపు సమ్మయ్య, నరిగే అనిల్, నీల రమేష్, బుర్రి కుమార స్వామి, కడారి నవీన్‌లు హజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కొమురయ్య జీవిత వీరగాధల గురించి స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో బిసీ వేల్ఫేర్ అధికారి టి.శైలజ, సహయ అధికారి క్రాంతి కిరణ్, శరబందం, మొగిలి, శారధ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

### -జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి

*భూపాలపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*




తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య చాలా కీలకంగా వ్యవహరించారని అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలను ఎస్‌పి సురేందర్ రెడ్డి, పోలీసు అధికారులు హజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కొమురయ్య త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ అకాంక్షను చాటడంలో తొలి తరం పోరాట యోధుడు, దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ఉందని ఎస్‌పి అన్నారు. అంతకముందు ప్రజాదివాస్ కార్యమ్రంలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 15మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, చట్టపరంగా న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు ఎస్‌పి వి.శ్రీనివాసులు, భూపాలపల్లి డిఎస్‌పి అడ్లూరి రాములు, ఏఓ ఆయూబ్ ఖాన్, ఇన్స్‌పెక్టర్‌లు జానీ నర్సింహులు, పెద్దన్న కుమార్, సంతోష్, సతీష్, అజయ:, రామ్ నర్సింహ రెడ్డి, పులి వెంకట్, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మిక సంఘం ఏకగ్రీవ ఎన్నిక

### -అధ్యక్షునిగా సంకటి సదానందం

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం పురపాలక సంఘం భూపాలపల్లి కార్యాలయ మున్సిపల్ కార్మికులందరూ పాత గ్రామ పంచాయతీ వద్ద మున్సిపల్ ఎన్నికలు నిర్వహించుకున్నారు. ఈఎన్నికల్లో కార్మికులు ఏకగ్రీవంగా సంకటి సదానందంను అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అలాగే కార్మికలు ఆధ్వర్యంలో వైస్ ప్రసిడెంట్‌గా మట్టేవాడ రాజు, ప్రధాన కార్యదర్శిగా జంపయ్య, కోశాధికారిగా మంతెన రాధాకృష్ణ, కార్యదర్శులు అంతడుపుల సతీష్, రాజబాబు, గౌరవ అధ్యక్షునిగా అంతడుపుల సమ్మయ్య, బండారి బాపు, నన్నపు ప్రకాష్, ఒరుగంటి రాజేందర్, పోనపాకల సమ్మక్క, ముఖ్య సలహాదారులుగా నగవత్ దేవేందర్, శీలపాక నరసయ్య, అల్లూరి మంజులను ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమ ఉద్దేశ్యం..మున్సిపల్ కార్మికుల హక్కులను సాధించుటకై, వారి సమస్యలను పరిష్కరించుటకై, కార్మికులంతా ఐకమత్యంతో ఏకతాటిపై నడిచి హక్కులను సాధించుకునే విధంగా ముందుకు సాగాలని కార్యక్రమ ఉద్దేశ్యమని తెలిపారు. ఇట్టి కార్మిక సంఘానికి అందరూ సమోచితంగా ఆలోచించి అంబేద్కర్ మున్సిపల్ కార్మిక సంఘం అని నామకరణం చేసుకున్నట్లు తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడు మృతి

*మొగుళ్లపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



మండలంలోని ఆకినపల్లి గ్రామానికి చెందిన గండు దేవయ్య గౌడ్(45) వృత్తిలో భాగంగా సోమవారం ఉదయం తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ జే.శ్రీధర్ కథనం మేరకు వృత్తిలో భాగంగా రోజువారి లాగే సోమవారం ఉదయం తాటిచెట్టు ఎక్కడానికి వెళ్లిన గండు దేవయ్య గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య పద్మతో పాటు కుమారుడు రాజు ఉన్నారు.

-జడ్పీ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతి పరామర్శ

వృత్తిలో భాగంగా సోమవారం తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన గండు దేవయ్య గౌడ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతి పరామర్శించారు. వారి వెంట మొగుళ్లపల్లి జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల వితరణ

*రాయపర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



లయన్స్‌క్లబ్ ఆఫన వర్ధన్నపేట ఆధ్వర్యంలో కొమురవెల్లి ప్రశాంత్ జన్మదినం సందర్భంగా రాయపర్తి హైస్కూల్‌లో పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థినీ విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు వితరణ చేశారు. కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ బండారి రాజు, ముఖ్య అతిథిగా విచ్చేసి మజ్జిక ప్యాకెట్లు విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ బండారి రాజు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష రాసి అలసటతో వెళ్తూ ఉన్న సమయంలో ఈ విధంగా మజ్జిగ ప్యాఎట్లను అందించిన లయన్స్‌క్లబ్ నాయకులను అభినందించారు. వారి సేవలను మండలంలో వివిధ కార్యక్రమాల ద్వారా అందించడం అభినందనదీయమని కొనియాడారు. వారికి నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు రాయపర్తి మండల రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్, క్లబ్ నాయకులు జిల్లా సుభాషఠ్రెడ్డి, కే.లింగమూర్తి, సుదర్శన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సునీల్ అనిల్, సంతోష్, పేరాల మదు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల పోషణ పక్వాడ్ కార్యక్రమం

*పర్వతగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

చింతనెక్కొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాలు చేపట్టిన అంగన్వాడీ కేంద్రాలచే గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు పోషక పదార్థాలను ఎలా తీసుకోవాలి అనే దానిపై చిరుధాన్యాలు పోషణ పక్వడ కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మ మహేష్ పాల్గొన్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వేసర్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్స్ గటిక రమాదేవి, చింతల అలివెల, నల్లపు రమాదేవి, ఏఎన్ఎం శారద, ఆశ వర్కర్స్ సునీత, రమా, ధనలక్ష్మి, పద్మ, స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

# పోరాట వీరులకు స్ఫూర్తిదాయకుడు దొడ్డి కొమురయ్య

## -జిల్లా కలెక్టర్ కె.శశాంక





*మహబూబాబాద్, ఏప్రిల్03, ప్రభాతవార్త*

వెట్టిచాకిరి విముక్తికోసం పోరాట వీరులకు స్ఫూర్తిదాయకుడు దొడ్డికొమురయ్య అని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం ఐడిఓసిలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధపోరాట తొలియెదుడు దొడ్డి కొమురయ్య అని, భూమి,భుక్తి,వెట్టిచాకిరి విముక్తికోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమురయ్య అని అన్నారు. బానిస తత్వాన్ని నిర్మూలించేందుకు గ్రామగ్రామానా సమావేశలు పెట్టి ప్రజల్ని ఏకం చేశారన్నారు. జనగామజిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో యాదవవంశంలో దొడ్డికొమురయ్య జన్మించారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డేవిడ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి నరసింహస్వామి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, జిల్లా యాదవసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-జిల్లా పోలీస్ కార్యాలయంలో...

తెలంగాణ రైతాంగ సాయుదపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లాపోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1927ఏప్రిల్ 2న జన్మించిన రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డికొమురయ్య అని అన్నారు. నిజాం పాలనలో నల్గొండజిల్లాలో ఉన్న కడివెండి పేదలు, సామాన్యుల బతుకులు దారుణంగా ఉండేవని, భూమి, పంట, పశువులు, పారే నీళ్లపైనా ప్రజలకు హక్కు ఉండాలని దొడ్డికొమురయ్య గ్రామల ప్రజల్లో చైతన్యం తీసుకోచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఆర్.ఐలు సురేష్, లాల్‌బాబు, పూర్ణచందర్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ ఫనిధర్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ బాలాజీ, వరప్రసాద్, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్‌సీఐ రమేష్, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

----------

# బేబక్క ఆశయ సాధనకు ఉద్యమిద్దాం



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్03, ప్రభాతవార్త*

గోదావరి ప్రతిఘటన పోరాట నాయకురాలు బేబక్క(నిమ్మగడ్డ సరోజిని) ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. సోమవారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో పుల్లన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ.. బేబక్క 1979నుండి విప్లవోద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. చిన్నతనం నుండే కమ్యూనిస్టు భావజాలంతో ప్రజలకోసం క్రియాశీల కార్యకర్తగా పనిచేసిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆదివాసి హక్కుల కోసం, పోడుభూముల రక్షణ కోసం అలుపెరుగకుండా పోరాడిందన్నారు. మహిళ అని చూడకుండా బేబక్కపై బాంబుకేసలు పెట్టి జైలుపాలు చేశారని అన్నారు. శత్రునిర్బంధాన్ని కూడా లెక్కచేయకుండా విప్లవపార్టీ రాజకీయాలను నరనరాన జీర్ణించుకున్న వీరవనిత బేబక్క అని ఆమె ఆశయాలను ముందుకు తీసుకపోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన అనసూర్య, ఎస్‌కె బాబు, సక్రు, హెచ్.లింగన్న, యాస వెంకటనారాయణ, సామ పాపయ్య, తాజ్‌పాషా, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం

*కురవి, ఏప్రిల్03, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని గంగమ్మతల్లి నూతన దేవాలయ నిర్మాణానికి డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ బాధ్యులు మాలోతు నెహ్రూనాయక్ ఆర్థికసహాయం సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నూతన దేవాలయాలు నిర్మించుకోవాలని, దేవాలయాల నిర్మాణాలకు తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. సమాజమే దేవాలయం అని, ప్రజలే దేవుళ్లు అని ప్రజాదీవెనలతో ఈసారి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాబోతుందని, డోర్నకల్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. గ్రామనాయకులు మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణానికి నెహ్రూనాయక్ అందించిన సాయం అమోఘం అని, ఆయన వెంట తమ ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు



లాలునాయక్, వద్దుల మహేందర్‌రెడ్డి, బాదే వీరభద్రం, రాందాస్, ఆలయకమిటీ సభ్యులు నద్దునూరి మహేష్, వీరన్న, సీతయ్య, రాము, గుట్టయ్య, భద్రయ్య, లింగన్న, శ్రీను, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి: కలెక్టర్

## -పది పరీక్షా కేంద్రాల తనిఖీల్లో కలెక్టర్ శశాంక

*మహబూబాబాద్, ఏప్రిల్03, ప్రభాతవార్త*

పదొవతరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని పత్తిపాకలో ఉన్న గుమ్మడూరు మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల బాలుర పాఠశాలలో పదొవతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై ఉపాద్యాయులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులను క్షణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉండోద్దని ఉపాద్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ప్రధానపర్యవేక్షకురాలు అనిత, తహశీల్దారు నాగభవాని, విద్యాశాఖ



అధికారులు శ్రీరాములు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# కార్యకర్తలు వర్గపోరుకు స్వస్థి పలకాలి



*డోర్నకల్, ఏప్రిల్03, ప్రభాతవార్త*

గ్రామలలో వర్గపోరు బేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఈ నెల 10న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో సమన్వయం కల్పించేందుకు మండలాలవారిగా సమ్మేళనాలు ప్రారంభించారన్నారు. ఈ సమ్మేళనాల ద్వారా కార్యకర్తల మనసులోని భావాలు తెలుసుకోవడంతోపాటు వారికి దిశానిర్ధేశం చేసేలా నాయకులు ప్రణాళికలు రచించుకుంటారన్నారు. డోర్నకల్‌లో ఏర్పాటు చేసే ఆత్మీయసమ్మేళనానికి ప్రతి గ్రామం నుండి వందమంది చొప్పున హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, ఎంపిపి బాలునాయక్, మండలపార్టీ అధ్యక్షుడు నున్న రమణ, చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, చేరెడ్డి బిక్షంరెడ్డి, గొర్ల సత్తిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అండగా ఉంటాం



*కురవి, ఏప్రిల్03, ప్రభాతవార్త*

వికలాంగుల సమస్యలు తమదృష్టికి వస్తే వారి సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటామని మండలంలోని సీరోలు పోలీస్‌స్టేషన్ ఎస్సై నరేష్ అన్నారు. సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ ఖాజా దివ్యాంగుల హక్కులచట్టం2016 49/2016-18 పుస్తకాన్ని ఎస్సై నరేష్‌కు అందించారు. పోలీసుల సహాయ సహకారాలు వికలాంగులకు ఎల్లప్పుడు ఉండాలని కోరగా అందుకు ఎస్సై భరోసా ఇవ్వాడంతో సయ్యద్ ఖాజా హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఛత్రపతిశివాజి వర్ధంతి వేడుకలు



*మరిపెడ, ఏప్రిల్03, ప్రభాతవార్త*

మండలంలోని ఏల్లంపేట గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజి మహరాజ్ వర్ధంతి సందర్బంగా ఛత్రపతిశివాజి యూత్ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివాజి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు ఆవుల గోవర్ధన్, దండె బుచ్చిరాములు, ప్రధానకార్యదర్శి గుండా దశరథ, కోశాధికారి బెత్తం అశోక్, ఉర్లుగొండ మహేష్, పాటి యాకన్న, గండి సాయిబాబు, కొంపల్లి నాగరాజు, లింగమూర్తి, గండి చిన్నసాయిబాబు, సతీష్ పాల్గొన్నారు.

# పార్టీల కతీతంగా పనిచేస్తేనే గ్రామాభివృద్ధి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త




గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించినప్పుడే గ్రామం అభివృద్ధిపతంలో ముందుకెళ్తుందని వెలికట్టె గ్రామసర్పంచ్ పోసాని పుష్పలీలసంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని వెలికట్టె గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రపంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు అన్ని అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సిఎం కేసీఆర్ హయాంలో గ్రామాలు అభివృద్ధిపథంలో దూసుకెళ్తున్నాయన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ దీకొండ యాకన్నగౌడ్, వార్డు సభ్యులు దికొండ రజిత, పబ్బాల రాము, బందు శ్రావాణి, బంధు శంకర్, బందు రవి, మడిపెద్ది పుష్పలీల, రాధిక, కోఆప్షన్ సభ్యుడు దికొండ శ్రీనివాస్, కారోబార్ రమేష్, గుంశావళి తదితరులు పాల్గొన్నారు.

## మృతకుటుంబానికి పరామర్శ

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త



మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన సిపియం జిల్లా నాయకుడు వై.వెంకటయ్య సొదరుడు యనమల ధర్మయ్య సోమవారం మృతిచెందగా బీఆర్‌ఎస్‌పార్టీ జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకుడు శ్రీనును ఓదార్చారు. ఆయన వెంట నాయకులు రాంనర్సయ్య, గ్రామపార్టీ ఇంచార్జ్ రాయిశెట్టి వెంకన్న, మండల అధికార ప్రతినిధి ధర్మారపు నాగయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు యాకుబ్, ఆర్‌ఎంపి నవీన్, యనమాల రాకేష్ తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:



అనుముల ప్రాజెక్టు పరిధిలోని కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడాలో భాగంగా సోమవారం ఉప సర్పంచ్ రామాంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నర్సింహారెడ్డి అధ్వర్యంవలో సామూహికత సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి, సూపర్‌వైజర్ రమాదేవిలు గర్భవతులకు సామూహిక సీమంతాలను చేసి గర్భిణీలు రక్తహీనత లేకుండా చూసుకోవాలని, దానికి తగిన విధంగా మిల్లేట్స్ కూడా తీసుకోవాలని, ప్రతి నెల బరువు, హెల్త్ చెకప్ చేయించుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ బరువు తక్కువగా పుట్టకుండా, పోషకాహారము, పరిశుభ్రత, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే అహారము, తప్పకుండా ఐఎఫ్‌ఏ కాల్షియం టాబ్లెట్స్ తీసుకోవాలని సూచించారు. అదే విధంగా కిశోర బాలికలకు ల్యాబ్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎం పార్వతి రక్త నమూనా పరీక్షించి వారి యొక్క హెచ్‌పీ శాతం చూసి రక్తం తక్కువ ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్స్ సిరఫ్స్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఝూన్సీ, టీచర్స్ సూర్యకాంతం, జ్యోతి, అశా రాజకుమారి అంగన్‌వాడీ టీచర్స్, గర్బవతులు, కిశోర బాలికలకు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలకే ంద్రంలోని బైపాస్‌రోడ్డు పక్కన కాలనీలో జిల్లా మినరల్ ఫండ్ నుండి మంజూరైన రూ.15 లక్షలతో 3 వీధులలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మనె ్నం శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు.

## డోర్నకల్‌పై కాషాయజెండా ఎగురవేస్తాం

దంతాలపల్లి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయజెండా ఎగురడం ఖాయం అని బీజేపీ డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్‌బూత్ స్వశక్తికరణ అభియాన్‌లో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని 11వ బూత్‌కమిటీని పూర్తిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న అన్నిపోలింగ్ బూత్‌లలో బూత్ స్వశక్తికరణ అభియాన్ కార్యకక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు. ఒక్కొక్క పోలింగ్‌బూత్‌లో 31మంది కార్యకర్తలతో బూత్‌స్థాయిలో కమిటిని పటిష్టం చేస్తున్నామన్నారు. రెడ్యానాయక్ కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి దాసరి మురళి, ఉపాధ్యక్షుడు అల్లం సాయికుమార్, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు సరెడ్డి రాణిరెడ్డి, చింత శివకుమార్, ఉమేష్‌యాదవ్, సందీప్‌రెడ్డి, తూర్పాటి శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కురిసిన ఈదురు గాలులు, వర్ష భీభత్సం వలన నష్టపోయిన మొక్కజొన్న, జొన్న, వరి పైర్లను రైతుసంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. తదుపరి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ మండల వ్యవసాయాదికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాలలో వట్టెపు సైదులు, హుస్సేన్, కందుల సుందర మౌళీశ్వరరెడ్డి, భావన ఆదినారాయణ, సత్యనారాయణ, నర్సింహారావు, కొండలు, అర్జున్‌రావు, హనుమంతరావు, పూర్ణయ్యతోపాటు నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.




## కార్యకర్తలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ,వారికి ఎల్లవేళల అండగా ఉంటామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయ్ అన్నారు. సోమవారం మండలంలోని గోల్ బొడ్కా తండాకు చెందిన భూక్య బంగారి కుటుంబాన్ని పరమార్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల నాయకులు కిషన్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటనష్ట పరిహారాన్ని అందచేయాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ఆకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందచేయాలని ఎంపిటీసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మండలంలోని నైనాల ఎంపిటీసి పెరుమాండ్ల గుట్ట య్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాలు కురిసి దాదాపు 15రోజులు కావస్తున్న ఇంతవరకు ఏ రైతుకు పంట నష్టాన్ని అందివ్వలేదన్నారు. ముఖ్య మంత్రి కేసిఆర్ స్వయాన రైతుల పంటను పరిశీలించి ఎకరాకి రూ.10వేలు ఇస్తామని ప్రకటించారన్నారు. కేవలం మొక్కజొన్నతోపాటు వాణిజ్య పంటలే కాకుండా, ప్రస్తుతం రైతుల వరిపొలాల్లో తెల్లకంకులు వచ్చి వరిధాన్యం లేకుండా తెల్లగా ఊసతిరిగి పోతున్నందున రైతులు వరిపంటకు పెట్టిన పెట్టుబడి రాకుండా రోడ్డుపాలు అయ్యే ప్రమాధం ఉందన్నారు. ప్రభుత్వం వరిపంటకు సైతం పంట నష్టంగా ప్రకటించి, నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందివ్వాలన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

నేరేడుచర్లటౌన్ ఏప్రి.ల్ 3 ప్రభాతవార్త



10వ తరగతి పరీక్షలలో భాగంగా సోమవారం నేరేడుచర్లలో ప్రశాంతంగా ప్రారంభమైనాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం, ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 220మంది విదా ్యర్థులు, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియంలో 191, ప్ర గతి ఇంగ్లీష్ మీడియంలో 197 మంది విద్యార్థులకుగాను నూటికి నూరుశాతం హాజరైనట్లు మండల విద్యాధికారిపానుగోతు చత్రునాయక్ తెలిపారు. నేరేడుచర్ల మండలంలోని 14 పాఠశాలల నుండి 486మంది విద్యార్థులు, పాలకీడు మండలంలోని 5 పాఠశాలల నుండి 122 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోస్టాఫీస్‌లో పోస్టు చేసినట్లు చత్రునాయక్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# మొదటిరోజు ప్రశాంతంగా జరిగిన పది పరీక్షలు



గూడూరు, ఏ ప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా భమయ్యాయి. పదవ తరగతి విద్యార్థుల కొరకు మండలంలో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో ఒక కేంద్రంలో ఒక విద్యా ర్థి మాత్రమే తప్ప అందరు విద్యార్థులు తొలిరోజు పరీక్షలకు హాజరయ్యారు. నిర్దేశిత సమయానికే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాసారు. పరీక్షా కేంద్రాలను సంది ర్శించిన అధికారులు నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసారు. మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాలతో పాటు గూడూరులోని బాలుర, బాలిక ఉన్నత పాఠశాలల్లో ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 14 విద్యాసంస్థలకు చెందిన 506 మంది విద్యార్థులు వీటిల్లో పరీక్షలు రాసే విధంగా అని ్న ఏర్పాట్లు చేసారు. కాగా సోమవారంనాటి తొలిరోజు పరీక్షలకు అయోధ్యాపురం కేంద్రంలో 146 మంది విద్యార్థులకు గాను 145 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. కాగా పరీక్షా కేంద్రాలను తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ రాణాప్రతాప్‌లు సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి వారికి పలు సూచనలు జారీ చేసారు. తొలిరోజు తమ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు సాఫీగా కొనసాగినట్లు గూడూరు బాలుర, బాలికల పాఠశాలల పరీక్షా కేంద్రాల సూపరిండెంట్లు కాంతారావు, స్వరూప తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు..!

**-పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు -20సెంటర్‌లలో 3,646మంది హాజరు -ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు**





భూపాలపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా, ఆహ్లాదకర వాతావరణంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా మొదటి రోజు పరీక్షలు ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోత్ జుమ్ము సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 సెంటర్‌లలో 3,651మంది విద్యార్థులకు గాను 3,646మంది విద్యార్థులు హాజరైనట్లు 5గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని సరీక్షా కేంద్రాలలో 144సెక్షన్ అమలు చేసినట్లు, పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్‌లను మూసి వేసినట్లు, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖల సమన్వయంతో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రత, చల్లటి త్రాగునీరు, వైద్యం, విద్యుత్, రవాణా తదితర మౌళిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం సహకారంతో పరీక్ష పత్రాలు పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రమునకు తీసుకువెళ్లి నట్లు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను తగిన బందోబస్తుతో పంపించినట్లు తెలిపానరు.



# ఉద్యోగమే జీవితాన్ని నిలబెడుతుంది : మున్సిపల్ కమిషనర్ భూక్యసింగ్

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ఏటూరునాగారం మండల కేంద్రంలో సోమవారం ఏటూరు నాగారం మరియు చుట్టుపక్కల వివిధ గ్రామాల నుండి విచ్చేసిన నిరుద్యోగ యువతకు గ్రూప్ 2, గ్రూప్ 4కు సంబంధించిన దాదాపు 80 మంది విద్యార్థులకు ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్ స్టడీ మెటీరియల్స్ అందించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ.. మీ అందరి కోసం, మీ అందరి భవిష్యత్తు కోసం ఆ దేవుడు ప్రసాదించిన శక్తి మేరకు నా జీవితాన్ని ధారపోస్తా అని, గత 2 సంవత్సరాలుగా విద్యార్థుల భవి ష్యత్తు కోసం నిరుద్యోగ యువత కోసం వారు అనుకున్న లక్ష్యాలు చేరుకోవడం కోసం నేను నా స్వతహాగా అన్ని రకాల విద్యార్థులకు వారికి కావలసిన స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నాను. వారు అనుకున్న లక్ష్యాన్ని చేరేంతవరకు వారు జీవితంలో స్థిరపడేంతవరకు ఇలాంటి కార్యక్ర మాలు చేపడుతూనే ఉంటానని భూక్యదేవ్ సింగ్ అన్నారు.

**-విద్యార్థుల భావోద్వేగం**

------------------



స్టడీ మెటీరియల్స్ తీసుకున్న విద్యార్థులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దేవ్‌సింగ్ చేస్తున్న ప్రతి సేవా కార్యక్రమాన్ని కొని యాడారు. ఆర్థిక పరిస్థితి మా జీవితాలని అతలాకుతలం చేస్తున్న క్రమంలో దేవుడి రూపంలో మీరు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని, వారు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. చాలామంది నిరుపేద పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థిక పరిస్థితి సహకరించగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇంత విలువైన మెటీరియల్స్ ఇచ్చి వారి భవిష్యత్తుకు భరోసానిస్తూ ముందుకు సాగుతున్న మీకు మేము ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామని అన్నారు. ఆ మాటలు విన్న అనంతరం దేవ్‌సింగ్ మాట్లా డుతూ.. ఎవరు అధైర్య పడవద్దు, నేను ఉన్న మీకోసం, మీ భవిష్యత్తు కోసం అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేందర్‌రెడ్డి, సుమారు 80 మంది నిరుద్యోగ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల సమ్మె నోటీసు



గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

తెలంగాణ ఐకెపి విఓఎల సంఘం రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా ఈనెల 3 నుండి సమ్మె చేస్తున్నట్లు మండలంలోని ఐకెపి విఓఎలు సోమవారం స్థానిక యూనియన్‌బ్యాంక్ మేనేజర్‌తో పాటు ఐకెపి ఎపిఎంకు నోటీసులు అందజేసారు. తమ సమ్మెలో భాగంగా ఈనెల 16 వరకు ఆన్‌లైన్ సేవలను బహిష్కరిస్తామని, రాష్ట్రం సంఘం సూచన మేరకు డిమాండ్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతామని, ఆ తర్వాత 17 నుండి నిరవధిక సమ్మె చేపడతామని నోటీసులో విఓఎలు పేర్కొన్నారు. ఇప్పటికైనా విఓఎల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన విఓఎలు పలువురు పాల్గొన్నారు.

## జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి



గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఎస్ఎస్సి వార్షిక పరీక్షల నేపథ్యంలో గూడూరు మండలంలోని జిరాక్స్ సెంటర్లు పరీక్షల నిర్వహణ సమయంలో మూసి వేయాలని ఎస్ఐ రాణాప్రతాప్ ఆదేశించారు. వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలను కాపీలు తీసే ప్రయత్నం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేస్తున్నందున ఆయా సెంటర్ల వద్ద ఎవరు కూడా గుంపులుగుంపులుగా ఉండవద్దని అన్నారు. ఇలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు.

## ఛత్రపతి శివాజి వర్ధంతి

గూడూరు, ఏ ప్రిల్ 3, ప్రభాతవార్త

యుద్ధ వీరుడు ఛత్రపతి శివాజి 343వ వర్ధంతిని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని మచ్చర్ల గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛత్రపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏప్రిల్ మాసమంటేనే ఎందరో మహనీయులను స్మరించుకునే మాసంగా చెప్పుకుంటారని, ప్రతి ఒక్కరు ఆ దిశగా దృష్టి సారించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మోకాళ్ల వెంకన్న, మంచ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



గోవిందరావుపేట ప్రభాతవార్త:

చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమాన్ని సిడిపిఓ గొర్ల మల్లీశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీపీ శ్రీనివాసరెడ్డి హాజరై, మాట్లాడుతూ.. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల బిపి, షుగర్లు లేకుండా మంచి ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ప్రేమలత మాట్లాడుతూ.. ఐరన్, మెగ్నీషియం వంటి కనిజ లవణాలతో కూడిన చిరుధాన్యాలు ఇప్పుడు ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. పీచు పదార్థాలతో కూడిన చిరుధాన్యాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీఓ సాజిదా బేగం, ఎపీఓ ప్రసూన, సర్పంచ్ భూక్య లక్ష్మి జోగనాయక్, సూపర్వైజర్లు, టి.అనంతలక్ష్మి, ఎం.కళావతి, పోషణ అభియాన్ సిబ్బంది శ్రావణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు పాల్గొన్నారు.

# మల్లంపల్లికి అవార్డుతో ములుగు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు

### సర్పంచ్, కార్యదర్శిని సన్మానించిన కలెక్టర్

### గ్రామాభివృద్ధిలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థుల భాగస్వామ్యం

### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్, క్రిష్ణ ఆదిత్య



**ములుగు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
మల్లంపల్లి గ్రామానికి రాష్ట్రస్థాయి అవార్డు రావడంతో ములుగు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చిందని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం దీనదయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైనందుకు గాను హైదరాబాద్‌లో మంత్రులు కేటిఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావుల చేతుల మీదుగా గ్రామ సర ్పంచ్ చంద కుమార స్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి పోలు రాజు అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్‌ను సర్పంచ్ చంద కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి పోలు రాజులు సోమవారం కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి సర్పంచ్‌ని, కార్యదర్శిని శాలువాతో ఘనంగా సనా ్మనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ సర్పంచ్ కుమారస్వామి, కార్యదర్శి రాజు, ఉపసర్పంచ్ సిహెచ్. శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు నరహరి, నిర్మల, మల్లారెడ్డి, సంతోష్, మొర్రె రాజు, స్వాతి, రమేష్, శ్రీకాంత్, చంద రాములు తో పాటు ప్రజలు సమన్వయంతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా కు గుర్తింపు తేవడం అభినందనీయమని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో గ్రామ పాలకమండలితో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది కృషి సైతం మరువలేనిదని పేర్కొన్నారు. గ్రామంలో పల్లె ప్రగతిలో హరితహారం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, వైకుంఠ ధామం, డ్రైనేజీ పనులు, సిసి రోడ్డు పనులతో పాటు ప్రభుత్వ పరంగా పేర్కొన్న పలు అంశాలను అభివృద్ధి చేసి ప్రజలకు మౌళిక సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రజల నుండి 100 శాతం ఇంటి పన్ను వసూలు చేసి రికార్డుపరంగా మరో అడుగు ముందుకు వేశారని కలెక్టర్ పేర్కొన్నారు. మల్లంపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి జాతీయ స్థాయి అవార్డు కు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఆర్వో కూతాటి రమాదేవి, డిపిఓ వెంకయ్య, డీఆర్డీఓ నాగపద్మజ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు



**నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**
బ్యాంకుల కంటే తపాలా శాఖలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు,కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.ఇటీవల భారత ప్రభుత్వము,తపాలా శాఖలో ఉన్న అన్ని రకాల పొదుపు ఖాతాల యొక్క వడ్డీ రేట్లను భారీగా పెంచింది.ఈ పెరిగిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తున్నట్లు నర్సంపేట పోస్టల్ ఇన్స్పెకర్,యస్.రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతము పెరిగిన పోస్టాఫీసు సేవింగ్ ఖాతా యొక్క వడ్డీరేటును 4 శాతం గాను,రికరింగ్ డిపాసిట్ 6.2 శాతం, 6.9 శాతం, 7.0 శాతం,7.5 శాతంగా పెంచినారు.నెలవారి ఆదాయ పథకం వడ్డీరేటు 7.1 శాతం నుండి 7.4 శాతంగా,సీనియర్ సిటిజన్ సేవింగ్స్ పథకము యొక్క వడ్డీ రేటు 8.0 శాతం నుండి 8.2 శాతంగా పెంచినారు.కిసాన్ వికాస పత్రము వడ్డీ రేటు 7.2 శాతం నుండి 7.5 శాతంకు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ వడ్డీరేటు 7.0 శాతం నుండి 7.7 శాతంకు,అత్యదిక అధరణ పొందిన,బాలికల అభివృద్ధికి ప్రవేశ పెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం యొక్క వడ్డీరేటును 7.6 శాతం నుండి 8.0 శాతంగా పెంచినారు.మహిళల కోసం సరికొత్త పథకము మహిళా సమ్మాన సేవింగ్స్ సర్టిఫికేట్.మహిళల స్వయం అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వము పోస్టల్ శాఖ ద్వారా సరికొత్త పథకము మహిళా సమ్మాన సేవింగ్స్ సర్టిఫికేట్ ను ప్రారంభించింది.ఈ 2023 సంవత్సరపు బడ్జెట్‌లో ఈ కొత్త పొదుపు పథకం ప్రత్యేకంగా మహిళల కోసం ప్రవేశపెట్టబడింది.ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ.1000 గరిష్టంగా రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టుకోవచ్చు.రెండు సంవత్సరాల పెట్టుబడికి గాను ప్రస్తుత ఆకర్షనీయమైన వడ్డీ 7.5 శాతంగా నిర్ణయించినారని,ఈ పోస్టాఫీసు పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ యస్.రమేష్ వివరించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, మెయిల్ ఓవర్ సీర్ అశోక్, వీరభద్రయ్య, సురేష్, రవి, అనూష, లావణ్య, మరియు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### అక్రమాలకు కేంద్రంగా మానుకోట తహసిల్

### అవినీతి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తేలేదు

### సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**మహబూబాబాద్, ఏప్రిల్03, ప్రభాతవార్త**
అర్హులైన ప్రతి పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం మానుకోట తహశీల్దారు కార్యాలయం ఎదుట పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐ బృందంతో కలసి ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ 5లక్షలు, మోడీ 10లక్షలు పేదల ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని అన్నారు. పేదలు ఎండనకా, వాననకా, రాత్రనకా, పగలనకా కులాలకు అతీతంగా సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 22జిల్లాల్లో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 58జీవో ప్రకారం వెంటనే పట్టాలు ఇవ్వాలని, 59జీవో ప్రకారం 500గజాల భూమి వరకు పాత నామినల్ రుసుముతో రెగ్యులర్ చేయాలనే డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. సిపియం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్ణపు సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపియం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య, జిల్లా కారక్యదర్శి సాదుల శ్రీనివాస్, ఆకుల రాజు, కుంట ఉపేందర్ పాల్గొన్నారు.





# వరల్డ్ హెల్త్ డే నిర్వహించిన సీనియర్ సివిల్ జడ్జ్

**భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. దీనికి సీనియర్ సివిల్ జడ్జ్ కె.జయరాం రెడ్డి ముఖ్య అతిధిగా హజరై వరల్డ్ హెల్త్ డే గురించి వివరించారు. వారు మాట్లాడుతూ..ధూమాపానం, మద్యపానం తాగకూడదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్ర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.శ్రీనివాస్, అడ్వకేట్ పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్03, ప్రభాతవార్త**
ప్రజలు గ్రీవెన్స్‌సెల్‌లో అందించిన వినతులను అధికారులు ఆలస్యం చేయకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, ఎం.డేవిడ్‌లతో కలసి ధరఖాస్తులు స్వీకరించారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన నిమ్మల వేణుమాదవ్ ప్రైవేట్ సెక్యూరిటి సంస్థ ద్వారా ఏరియా ఆసుపత్రిలో 2020లో సూపర్‌వైజర్‌గా విదుల్లో చేరానని కొన్నిరోజుల తర్వాత తనను గూడూరు ఆసుపత్రికి సూపర్‌వైజర్‌గా పంపించారని అనంతరం కాంట్రాక్టు మారడంతో తనను విదుల నుండి తొలగిస్తూ ఏరియా ఆసుపత్రిలో విదులలో తీసుకుంటామని గత నాలుగు నెలలుగా ఉద్యోగంలోకి తీసుకోవడంలేదన్నారు. కరోనా కాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేశానని జీతం లేక కుటుంబం గడవక చాలా ఇబ్బందిగా ఉందని ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో చాప్లతండా 2021-22 రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికకు 27రాష్ట్రస్థాయి గ్రామపంచాయతీ అవార్డులకు ఎంపికైనందున కృషిచేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా వేసవికాలం దృష్ట్య స్పెషల్ అధికారులు మండలాల్లో, గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో వేసవికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విస్తృత ప్రచారం చేయించాలన్నారు. మొత్తంగా గ్రీవెన్స్‌లో 97ధరఖాస్తులు అందాయని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా సరళిని పరిశీలించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ పట్టణంలో సోమవారం నాడు నిర్వహించిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని సెయింట్‌మెరీస్, ఏకశిల పాఠశాలలో పరీక్షా సరళిని కలెక్టర్ పరిశీలించారు. అలాగే అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ పట్టణంలోని సెయింట్‌పాల్స్, స్టేషన్‌రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. ఈసందర్భంగా సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైల్ నుండి పారిపోయన వ్యక్తి అరెస్ట్

### సబ్‌జైల్ అధికారి ప్రభాకర్ రెడ్డి

**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఎఫ్రిల్ 03:**
పర్కాల సబ్‌జైల్ నుండి సోమవారం ఉదయం పారిపోయిన ఖైధీని తిరిగి సాయంకాలం వరకు అరెస్ట్ చేసినట్లు సబ్‌జైల్ అధికారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ సోమవారం ఉదయం తోటి ఖైధీలతో పాటు ఉదయాన్నే క్లీనింగ్ పనులు నిర్వహిస్తూ సెక్యూరిటి కల్లుగప్పి పారిపోయాడని వెంటనే అప్రమత్తమై ఎనిమిది బృందాలుగా ఏర్పడి అన్ని ప్రధాన హదారుల్లో చెకింగ్‌లు నిర్వహించి అదుపులోరి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మహ్మద్ గౌస్ పాషా ఏటూర్‌రాగారం పోలీస్ స్టేషన్‌లో ఫోక్స్ చట్టం కేసులో శిక్ష అరుభవిస్తున్నాడని అన్నారు.

